నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..
27.01.2026 మంగళవారం Tuesday
సంపుటి (volume): 1 సంచిక (Issue): 199
పేజీలు : 12 Pages : 12
వెల రూ.2.00
Published from : Hyderabad
Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944
7897222788 - 7897222789

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



## ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన

- ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్

దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకు న్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్విక దళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరో పా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూ డా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

వివరాలు 4వ పేజీలో


04





# భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత

తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన

- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ

**హైదరాబాద్, జనవరి 26:** భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని, దీంతో హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు.

మిగతా 2 లో



## గవర్నర్ ఎట్ హోం

**హైదరాబాద్,జనవరి 26 :** రిపబ్లిక్ డే సందర్భంగా లోక్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. నేతలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీజే ఏకే సింగ్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కాంగ్రెస్, బీఆర్ఎస్, భాజపా నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్‌ను జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. ఎట్ హోం సందర్భంగా రాజ్‌భన్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## కర్రెగుట్టల్లో పేలిన మందు పాతరలు

- పదిమంది భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలు


.. వివరాలు 2లో

## పదివేల కిలోల పేలుడు పదార్థాలు

- రాజస్థాన్‌లో పట్టుకున్న అధికారులు 4



## విషమంగా కానిస్టేబుల్ సౌమ్య ఆరోగ్య పరిస్థితి

నిజామాబాద్ దాడి ఘటన దారుణం

ఎక్సైజ్ కానిస్టేబుల్‌ను పరామర్శించిన దామోదర

దాడికి కారకులను వదిలిపెట్టేది లేదన్న మంత్రి


.. వివరాలు 2లో

# 'రాక్షస పాలన'

- రేవంత్ రెడ్డి పాలనలో నడుస్తున్నది 'అనుముల రాజ్యాంగం'
- కాంగ్రెస్ 'న్యాయ పత్రం' కాదు.. 'అన్యాయ పత్రం' 3
- హెచ్‌సీయూ భూముల్లో రూ.10 వేల కోట్ల కుంభకోణం
- గణతంత్ర వేడుకల్లో ప్రభుత్వంపై కేటీఆర్ ఘాటు విమర్శలు





## మేడారంలో అంతర్జాతీయ ఆదివాసీ మేళా

- గద్దెలపై న్యూజిలాండ్ 'హాకా' నృత్యం
- జాతరను సందర్శించిన మావోరి తెగ ప్రతినిధులు
- కళాకారులతో కలిసి నృత్యం చేసిన సీతక్క 2

మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర సోమవారం ఒక అంతర్జాతీయ వేదికగా మారింది. మంత్రి ప్రత్యేక చొరవతో తెలంగాణ-న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ గద్దెల ప్రాంగణంలో 'హాకా'ను ప్రదర్శించారు. మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో అడుగులు వేస్తూ వారిని ఉత్సాహపరిచారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం


2
బీఆర్ఎస్ మాజీ ఎంఎంపీ సంతోష్‌కు సిట్ నోటీసులు

## నకిలీ హెచ్‌టీ పత్తివిత్తనాలు

పది టన్నుల విత్తనాలు స్వాధీనం


2

## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు 2

- హుస్నాబాద్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం





# కర్రెగుట్టల్లో పేలిన మందుపాతరలు

**పదిమంది భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలు**

**ములుగు, జనవరి 26:** తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు పేలి 10 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కర్రెగుట్టల్లో మావోయిస్టుల కదలిక, ఐఈడీలు అమర్చినట్లు భద్రతా సంస్థలకు విశ్వసనీయ సమాచారం అందడంతో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అనేక ఐఈడీలు ఒకదాని తర్వాత ఒకటి పేలాయి. దీంతో జవాన్లు గాయపడ్డారు. వారిని ఆర్మీ హెలికాప్టర్‌లో రాయ్‌పుర్‌కు తరలించారు. వీరిలో 9 మంది డీఆర్‌జీ, మరొకరు కోబ్రా బెటాలియన్‌కు చెందినవారు. గాయపడిన భద్రతా సిబ్బందికి ప్రాణాపాయం తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కర్రెగుట్టల్లో హైఅలర్ట్ ప్రకటించి కూంబింగ్ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. గతేడాది ఇదే ప్రాంతంలో 21 రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ నిర్వహించిన విషయం తెలిసిందే.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

**బీఆర్‌ఎస్ మాజీ ఎంఎంపీ సంతోష్‌కు సిట్ నోటీసులు**



**హైదరాబాద్, జనవరి 26:** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# నకిలీ హెచ్‌టీ పత్తివిత్తనాలు

**పది టన్నుల విత్తనాలు స్వాధీనం**



**నారాయణపేట, జనవరి 26 :** జిల్లాలో రైతులను మోసం చేస్తూ నకిలీ హెచ్‌టీ పత్తి విత్తనాలను అక్రమంగా విక్రయిస్తున్న వారిపై నారాయణపేట జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. సోమవారం నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఆదివారం సాయంత్రం నారాయణపేట మండలం బండగొండ గ్రామం, కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామాలలో జిల్లా పోలీసు , టాస్క్ ఫోర్స్ ప్రత్యేక పోలీసు బృందం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ దాడుల్లో సుమారు రూ. కోటి విలువైన 10 టన్నుల నకిలీ హెచ్.టీ పత్తి విత్తనాలను స్వాధీనం చేస్తుకున్నట్లు వెల్లడించారు. కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామానికి చెందిన వి. బాలకృష్ణ నాయుడు, శశివర్ధన్ నాయుడు అనే తండ్రి, కొడుకుల ఇళ్ల నుంచి వీటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు, మద్దూరు పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు. బాలకృష్ణ నాయుడు గతంలో మద్దూరు, నర్వ, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. ఆ కేసులన్నీ ప్రస్తుతం కోర్టుల్లో విచారణలో ఉన్నాయని తెలిపారు. రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ప్యాకింగ్ లేని , అనుమానాస్పద విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. నకిలీ విత్తనాల వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు , వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాలు సుమారు మూడు మండలాల్లో పంటలు వేయడానికి సరిపడే పరిమాణంలో ఉన్నాయని వివరించారు. గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ షాపులలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని, లాట్ నెంబర్ ఉన్న విత్తనాలనే కొనాలని రైతులకు సూచించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ప్రత్యేక పోలీసు బృందం, వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అభినందించారు.

# భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్



పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# మేడారంలో అంతర్జాతీయ ఆదివాసీ మేళా

- గద్దెలపై న్యూజిలాండ్ 'హాకా' నృత్యం
- జాతరను సందర్శించిన మావోరి తెగ ప్రతినిధులు
- కళాకారులతో కలిసి నృత్యం చేసిన సీతక్క



**ములుగు,జనవరి 26 :** ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దెల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన 'హాకా' నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ?న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క?సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.

# విషమంగా కానిస్టేబుల్ సౌమ్య ఆరోగ్య పరిస్థితి

**నిజామాబాద్ దాడి ఘటన దారుణం**

**కానిస్టేబుల్‌ను పరామర్శించిన దామోదర**

**దాడికి కారకులను వదిలిపెట్టేది లేదన్న మంత్రి**



**హైదరాబాద్, జనవరి 26:** నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను, ఆమె కుటుంబ సభ్యులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం పరామర్శించారు. సౌమ్యపై దాడి దురదృష్టకరమని మంత్రి విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఎక్సైజ్, పోలీస్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు మంత్రి. క్రమంలోనే నిజామాబాద్‌లో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని రాజ నర్సింహ అన్నారు. ఇందులు కారకులైన ప్రతి ఒక్కరినీ చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. సౌమ్య ఆరోగ్య పరిస్థితి నిన్నటి కంటే మెరుగైనప్పటికీ.. ఇంకా ఆమె కండీషన్ క్రిటికల్‌గానే ఉందని తెలిపారు. నిమ్స్‌లో సుశిక్షితులైన సీనియర్ వైద్యుల బృందం, సౌమ్యకు అత్యాధునిక వసతులతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. సౌమ్య సంపూర్ణంగా కోలుకుటుందని ఆశిస్తున్నామన్నారు. ఆమె కుటుంబాన్ని అన్నిరకాలుగా ఆదుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. విధి నిర్వాహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. నిందితులపై ఇప్పటికే హత్యాయత్నం కేసు నమోదు చేయించామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. నిమ్స్‌లో సౌమ్యను పరామర్శించిన మంత్రికి ఆమె ఆరోగ్య పరిస్థితిని నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, వైద్యులు వివరించారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**హుస్నాబాద్‌లో జెండా ఊపి ప్రారంభించిన మంత్రి పొన్నాం**



**సిద్దిపేట,జనవరి26:** తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్ స్టేషన్‌లో మేడారం స్పెషల్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను ఆయన వెల్లడించారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎక్కడా రవాణా ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4000 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఒక్క హుస్నాబాద్ డిపో నుండే మేడారానికి 50ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఎవరూ ఇబ్బంది పడకుండా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంత్రి సూచించారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం అత్యంత సురక్షితమైనదని, ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సులకు ఒక ప్రత్యేక సౌకర్యం ఉందని మంత్రి వివరించారు. భక్తులు నడక సాగించే అవసరం లేకుండా, నేరుగా అమ్మవార్ల గద్దెల వరకు వెళ్లగలిగే రవాణా సౌకర్యం కేవలం ప్రభుత్వ బస్సులకే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ వాహనాలలో రద్దీ , ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ప్రజలు ఆర్టీసీని ఎంచుకోవాలని కోరారు. జాతరలో లక్షలాది మంది భక్తులు పాల్గొనే క్రమంలో చిన్న పిల్లలు తప్పిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని నివారించేందుకు పోలీస్ శాఖ , ఆర్టీసీ సంయుక్తంగా ఒక వినూత్న చర్య చేపట్టాయి. జాతరకు వచ్చే ప్రతి చిన్న బిడ్డ చేతికి పేరు , తల్లిదండ్రుల ఫోన్ నంబర్ నమోదు చేసిన ఒక ప్రత్యేక బ్యాండ్‌ను కడతారు. ఒకవేళ రద్దీలో పిల్లలు తప్పిపోయినా, ఈ బ్యాండ్ ఆధారంగా వారిని వెంటనే తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి వీలవుతుంది. ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు. హుస్నాబాద్ నుండి ప్రారంభమైన ఈ బస్సు సర్వీసులు జాతర ముగిసే వరకు నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయని, పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

# రాష్ట్రంలో 'రాక్షస పాలన'

- రేవంత్ రెడ్డి పాలనలో నడుస్తున్నది 'అనుముల రాజ్యాంగం'
- కాంగ్రెస్ 'న్యాయ పత్రం' కాదు.. 'అన్యాయ పత్రం'
- హెచ్‌సీయూ భూముల్లో రూ.10 వేల కోట్ల కుంభకోణం
- గణతంత్ర వేడుకల్లో ప్రభుత్వంపై కేటీఆర్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్, జనవరి 26 :** దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతుంటే, తెలంగాణలో మాత్రం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ 'రాక్షస పాలన' సాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మండిపడ్డారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆయన, అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ప్రస్తుతం రాజ్యాంగబద్ధమైన ప్రజా పాలన కనుమరుగైందని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే 'రాక్షస పాలన' కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు రాష్ట్రంలో జరుగుతున్న రాజ్యాంగ ఉల్లంఘనలపై ప్రదర్శించిన లఘు నాటిక అందరినీ ఆలోచింపజేసిందని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరిపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. తుక్కుగూడలో విడుదల చేసిన 'న్యాయ పత్రం'లో పార్టీ ఫిరాయింపులను ఖండించామని చెబుతూనే, అదే వేదికపై బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన నేతలను కూర్చోబెట్టుకోవడం కాంగ్రెస్ నాటకానికి నిదర్శనమన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో, కాంగ్రెస్ న్యాయ పత్రంలో న్యాయం అంతే ఉందని ఎద్దేవా చేస్తూ, దానిని 'అన్యాయ పత్రం'గా పిలవాలన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి "జెండా గద్దెలను కూల్చేయండి" అని పిలుపునివ్వడం రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధమని విమర్శించారు.



### లాకప్ డెత్‌ల ప్రభుత్వం

దళితులు, గిరిజనులు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కోదాడలో దళిత యువకుడు కర్రా రాజేష్ పోలీస్ కస్టడీలో మృతి చెందిన ఘటనకు 60రోజులు గడిచినా సీఎం రేవంత్ రెడ్డి గానీ, స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గానీ స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులను ఉగ్రవాదుల్లా అరెస్ట్ చేయడం రాజ్యాంగ హననమేనని వ్యాఖ్యానించారు. లగచర్లలో గిరిజన ఆడబిడ్డల ఇళ్లలోకి చొరబడి దౌర్జన్యాలు, రైతులను జైళ్లకు పంపడం, హైడ్రా-ఉమూసి పేరుతో పేదల ఇళ్ల కూల్చివేతలు ఈ ప్రభుత్వ రాక్షస పాలనకు నిదర్శనమన్నారు.

### అంబేద్కర్ మాటలు గుర్తు చేసిన కేటీఆర్

డాక్టర్‌బీఆర్‌అంబేద్కర్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దాన్ని అమలు చేసే వారిలో చిత్తశుద్ధి లేకపోతే అది వ్యర్థమే" అన్న మాటలు నేడు అక్షరాలా నిజమవుతున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పోటీ పడి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజా పాలన మాయమై 'అనుముల రాజ్యాంగం' నడుస్తోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అంశంపై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని కాపాడేందుకు విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని అభినందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఈ భూములను చెరబట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. సుప్రీంకోర్టు గ్రీన్ బెంచ్ నియమించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సీఈసీ) క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, ఈ కుంభకోణం విలువ దాదాపు రూ.10 వేల కోట్ల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఇంతటి భారీ అవినీతిపై రాహుల్ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు.

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్ర పాత్ర

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తున్నారని కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర లేని బీజేపీ

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, జనవరి 26:** స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో



తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర గాంధీ

## అదేబాటలో కాంగ్రెస్ పాలకులు

### బీజేపీ కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్

**హైదరాబాద్, జనవరి 26:** రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీ బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు.





మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.



# జాతీయ జెండాకు అవమానం

### తలకిందులుగా జెండా ఆవిష్కరణ

**మెదక్, జనవరి 26:** మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో జాతీయ జెండా అవమానానికి గురైన ఘటన కలకలం రేపింది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఆర్డీవో మహిపాల్ రెడ్డి జాతీయ జెండాను తలక్రిందులుగా ఆవిష్కరించడం వివాదానికి దారితీసింది. జెండా ఆవిష్కరణ అనంతరం అక్కడ ఉన్న స్థానికులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సూచించారు. దీంతో అప్రమత్తమైన ఆర్డీవో వెంటనే జెండాను సరిచేసి రెండోసారి సక్రమంగా ఎగరవేశారు. అయితే అప్పటికే ఈ ఘటనపై విమర్శలు మొదలయ్యాయి. జాతీయ జెండా ఆవిష్కరణ వంటి కార్యక్రమంలో ఈ తరహా నిర్లక్ష్యం ఎలా జరిగిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలోనే ఇలాంటి తప్పిదం జరగడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అక్రిడిటేషన్ జీవో సవరణ

**హైదరాబాద్, జనవరి 26:** ప్రభుత్వం జారీచేసిన అక్రిడిటేషన్ల జీవోపై జర్నలిస్టుల నుంచి ఆందోళన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిద్దుబాటుకు పూనుకుంది. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టీయూడబ్ల్యూజే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టీయూడబ్ల్యూజే సాధించిన విజయమని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు.

# చైనా మాంజాకు బాలిక బలి

**హైదరాబాద్, జనవరి 26:** కూకట్‌పల్లిలో నిషేధిత చైనా మాంజా ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. సంగారెడ్డి జిల్లా కాజీపల్లికి చెందిన తండ్రి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి బైక్‌పై కూకట్‌పల్లికి వస్తుండగా, వివేకానందనగర్ జాతీయ రహదారి వద్ద గాలిపటం చైనా మాంజా ఐదేళ్ల చిన్నారి నిష్విక ఆదిత్య మెడకు బలంగా చుట్టుకుంది. ఒక్కసారిగా చిన్నారి కేకలు వేయడంతో తండ్రి బైక్ ఆపి చూసేసరికి, మాంజా కోసుకుపోవడంతో మెడ భాగం నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కళ్ల ముందే కూతురు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తండ్రి రోదనలు మిన్నంటాయి. ఈ హృదయ విదారక ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిషేధం ఉన్నప్పటికీ చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రభుత్వ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇలాంటి ప్రమాదకర దారాలను వాడటం వల్ల సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### జూబ్లీహిల్స్‌లో సర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జనవరి 26:** నగరంలోని జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ నియోజకవర్గం నుంచి చదువుకున్న యువకుడిని నిలబెట్టి ప్రజలే గెలిపించారని పేర్కొన్నారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, అలాంటి నాయకుడితో కలిసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భవిష్యత్తులో నవీన్ యాదవ్ పెద్ద స్థాయి నాయకుడిగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే చాలా అభివృద్ధి చెందిన ప్రాంతమని అనుకున్నప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, పరిశ్రమలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని వెల్లడించారు. అలాగే కమలాపురి కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు .

# సభాపతిని ధృతరాష్ట్రుడ్రితో పోల్చడం ఏమిటి?

### తోణం కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి: అద్దంకి

**హైదరాబాద్, జనవరి 26:** గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగాన్ని, రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న స్పీకర్‌ను అవమానించినందుకు కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'సభాపతిని ధృతరాష్ట్రుడ్రితో పోల్చడం ఏమిటి? సభ్యుడిగా మీకు సంస్కారముందా? ముఖ్యమంత్రిని అవమానించడం మీది ఏ రాజనీతి? మీ నాయన కేసీఆర్ రాజ్యాంగంతో తెలంగాణ వచ్చిందని చెబుతూ అవమానిస్తున్నారు. రాజ్యాంగ వ్యతిరేకులుగా మారి, రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నాటకాలు వేస్తున్నారు, నాటకాలు ఆడిస్తున్నారు' అని ఎమ్మెల్సీ విమర్శించారు. 'మీరు, పది మంది గురించి మాట్లాడుతున్నారు.. కానీ 39 మందిని మీ పార్టీలో చేర్చుకున్న మిమ్మల్ని ఏమనాలి? మీరు చేసిన రాజ్యాంగ ద్రోహాన్ని ప్రజలు మననం చేసుకుంటున్నారు. ఫ్రస్ట్రేషన్‌తో చేస్తున్న మీ నాటకాలను ప్రజలు తిరస్కరించారు. మీరు ప్రతిపక్ష నాయకులుగా ఉండటం దురదృష్టకరం. ఇప్పటికైనా మీరు చేసిన తప్పును గమనించి క్షమాపణ చెబితే మంచిది' అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
కరీంనగర్ | మంగళవారం 27 జనవరి 2026




**సంపాదకీయం**

# విచారణలో కాలయాపనలు దేనికోసం?

ప్రభుత్వాలు నడుపుతున్న వ్యక్తులకు , పార్టీలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. సవాళ్లు, ప్రతిసవాళ్ల తో సమస్యలను పక్కదారి పట్టించేస్తున్నారు. ప్రధానంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. సమస్యలను, అవినీతిపై పరస్పర విమర్శలు చేసుకుంటూ ఇది వారి వ్యక్తిగత వ్యవహారంగా ప్రచారం చేసుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఏపీలో టిడిపి, వైసిపి, తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పరిస్థితి ఇలాగే ఉంది. పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటట్డం ద్వారా ఈ పార్టీలు పబ్బం గడుపుకునే పరిస్థితి దాపురించింది. నిజానికి ఈ వ్యవహారంపై అంటే అవినీతి ఆరోపణలపై కేంద్రం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. బిఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రెండేళ్లు దాటినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. విచారణల తోనే కాలం గడిచింది. కేంద్ర ప్రభుత్వ టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ఫోన్ ట్యాపింగ్ తీవ్ర నేరంగా పరిగణించాలి. బిఆర్ఎస్ పాలనా కాలంలో చాలా మంది ఫోన్ సంభాషణలను రికార్డు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగత గోప్యతను హరించివేశారు. వాటి ఆధారాలను తుడిచిపెట్టారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తాము కూడా బాధితులమే అని చెప్పుకొంటున్నారంటే ఏ స్థాయిలో టెలిఫోన్ ట్యాపింగ్ దుర్వినియోగమయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు కవిత పదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుత దర్యాప్తుతో సత్వర న్యాయం కాదుకదా, అసలు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని అంటున్నారు. ప్రతిపక్షాలతోపాటు జర్నలిస్టులు, ఇతర ప్రముఖుల సంభాషణలు విని వారి కదలికలను తెలుసుకోవడం ద్వారా కేసీఆర్ వారిని కట్టడికి యత్నించారు. అధికారాన్ని కూడా నిలుపుకోవడానికి ఈ నీచయత్నానికి పాల్పడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడం కోసం టెలిఫోన్ ట్యాపింగ్‌ను సాధనంగా వాడుకున్నట్లు బయటపడింది. కెటిఆర్ విచారణలో ఇదే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వ్యవహారంపై రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఇంకెంత కాలం విచారణ జరుపుతారన్నది తెలియదు. సుప్రీంకోర్టు కూడా ఇటీవల ఒక సందర్భంలో ఇంకెంతకాలం అన్న విసయాన్ని ప్రస్తావించింది. టెలిఫోన్ ట్యాపింగ్‌పై అవసరమైన ఆధారాలు ఇప్పటికే ప్రభుత్వానికి లభించాయి. కావాలనుకుంటే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవచ్చు. అయినా విచారణను సాగదీస్తున్నారు. బహుశా కేసీఆర్, సంతోష్‌రావును కూడా త్వరలో విచారణకు పిలవవచ్చని అంటున్నారు. విచారణ ఎంత ఎక్కువ కాలం సాగితేస్తే అంతగా లబ్ది పొందాలని ప్రభుత్వం చూస్తున్నదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇదే అదనుగా ట్యాపింగ్ విచారణకు హాజరైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలెట్టారు. వేధింపుల కోసం, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ విచారణలను కనసాగిస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే వీలైనంత త్వరగా ముగించడం, దోషలును శిక్షలకు గురి చేయడం అవసరం. గతంలో జరిగిన తప్పులపై చర్యలు తీసుకొనే విధంగా విచారణ సాగాలి. త్వరగా ముగించాలి. అలాకాకపోతే ఇదంతా అధికార విపక్షాల మధ్య నడిచే డ్రామాగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే విమర్శలు చేయడం మొదలెట్టారు. అతీగతీ లేకుండా విచారణలు సాగుతూ ముఖ్య నాయకులను విచారణల పేరిట పిలుస్తూ పోవడంవల్ల ప్రజలు సహజంగానే వారి విమర్శలను విశ్వసిస్తారు. టెలిఫోన్ ట్యాపింగ్ విచారణ సాగినంత కాలం బీఆర్ఎస్ నాయకులు సింగరేణి వంటి విషయాల్లో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుతానికి టెలిఫోన్ ట్యాపింగ్ విషయమే హాట్ టాపిక్ అయింది. త్వరలో మరో వివాదం తెరపైకి రావొచ్చు. అప్పుడు ఇది కూడా తెర మరుగవుతుంది. ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎంతో సమయం పట్టదు. అది సింగరేణి విషయమైనా, టెలిఫోన్ ట్యాపింగ్ విషయమైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రభుత్వాలు బలంగా కోరుకున్న సందర్భాలలో విచారణలు వేగంగా పూర్తవుతాయి. శిక్షలు కూడా అంతే వేగంగా పడతాయి. రాజకీయ క్రీడలో భాగమైనప్పుడు మాత్రమే విచారణలు సాగుతూనే ఉంటాయి. ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతూనే ఉంటాయి. ఎదురుదాడి వ్యూహాలు పదునెక్కుతాయి. ఇక సింగరేణిపై అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం విషం చిమ్ముతున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేని నిబంధనలు పెడుతూ ఆ సంస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రెండు బొగ్గు గనులను కేంద్రం వేలం ద్వారా అమ్మి ప్రైవేట్‌కు ద్వారాలు తెరువగా.. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదేబాటలో నడుస్తున్నది. ఓవర్ బర్డెన్ పనులకు 'సైట్ విజిట్' నిబంధనను ముందుగా తెచ్చి, ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్‌లో ఏకంగా బొగ్గు ఉత్పత్తి ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు భట్టి తదితరలుఉ రంగంలోకి దిగారని అంటున్నారు. సింగరేణి చేతిలో ఉండాల్సిన ఈ గనిని 25 ఏండ్ల పాటు ప్రైవేట్ కంపెనీల చేతుల్లో పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అంటే పేరు మాత్రమే సింగరేణిది, గనిపై పూర్తి అధికారాలు ప్రైవేట్ సంస్థకే ఉంటాయని అర్థం చేసుకోవాలి. ఇలా స్వరాష్ట్రంలో సిరులు కురిపించిన సింగరేణి.. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిర్ణయాలతో తన అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇటీవల చేర్చిన నిబంధనలు, పరిణామాలను నిశితంగా గమనిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం కనిపిస్తున్నది. సంస్థలో ఇప్పటివరకు ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గుపై కప్పబడి ఉండే ఓబీ పనులు మాత్రమే ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారు. అయితే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇక నుంచి ఓబీతో పాటు బొగ్గు వెలికితీత పనులు ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లనున్నాయి. సింగరేణికి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో కొత్తగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎండీవో పేరిట టెండర్లను పిలువడంతో ఇక నుంచి ఈ బ్లాక్‌లో అన్ని పనులు ప్రైవేట్ వ్యక్తులే చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందువల్ల విచారణలో పారదర్శకత ఉండాలి. ట్యాపింగ్ కావచ్చు. సింగరేణి కావచ్చు నిజాలు చెప్పినప్పుడే ప్రజల్లో నిలబడతారు. లేకుంటే కనుమురుగ అవుతారు. పాలకులు విచారణల పేరుతో కాలయాపన చేయకుండా నిజాలు నిగ్గుతేల్చాల్సి ఉంది.

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్శణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్






**న్యూఢిల్లీ,జనవరి 26:** దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.





# పదివేల కిలోల పేలుడు పదార్థాల స్వాధీనం

## రాజస్థాన్‌లో పట్టుకున్న అధికారులు



**జయపుర, జనవరి 26:** రిపబ్లిక్ డే వేళ ఇంటెలిజెన్స్ అధికారులు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను ఛేదించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు రాజస్థాన్‌లో 10వేల కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. నాగౌర్ జిల్లాలోని ఓ ఫామ్‌హౌస్‌లో స్మగ్లింగ్ నెట్‌వర్క్ పని చేస్తున్నట్లు సమాచారం రావడంతో ఫామ్‌హౌస్‌పై దాడి చేయగా.. 187 బస్తాల అమ్మోనియం నైట్రేట్‌తో పాటు డిటోనేటర్లు, డిటోనేటర్ వైర్లు, ఇతర పేలుడు పదార్థాలు లభ్యమైనట్లు తెలిపారు. వీటిని అక్రమ మైనింగ్‌లో వాడుతున్నట్లు అనుమానం వ్యక్తంచేశారు. సులేమాన్‌ఖాన్ అనే వ్యక్తి అరెస్ట్ చేసి, విచారణ చేపట్టామన్నారు. ప్పటివరకు ఈ పేలుడు పదార్థాలను ఎవరెవరికి సరఫరా చేశారు. ఇందులో ఇతర రాష్ట్రాల ముఠాలకు సంబంధం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు నిందితుడు పేలుడు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు తెలిపారు. వీటి విలువ రూ.కోట్లలో ఉంటుందన్నారు. నిందితుడిపై గతంలోనూ పేలుడు పదార్థాల సరఫరాకు సంబంధించి పలు కేసులు నమోదయ్యాయన్నారు.

# ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభకాంక్షలు

## ముర్ము, మోడీల సందేశం



**న్యూఢిల్లీ, జనవరి 26:** భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో దేశ ప్రజలకు సందేశమిచ్చారు. 'మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ జీవితం.. ఆనందం, శాంతి, భద్రత, సామరస్యంతో నిండి ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను' అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక సందేశం పోస్ట్ చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికసిత్ భారత్‌ను నిర్మించాలనే మన సమష్టి సంకల్పంలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని అందించాలని ఆకాంక్షించారు మోదీ. గణతంత్ర దినోత్సవం మన స్వేచ్ఛ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు శక్తిమంతమైన చిహ్నమని ప్రధాని తెలిపారు. ఈ పండుగ దేశాన్ని కలిసి నిర్మించాలనే సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు కొత్త శక్తిని, ప్రేరణను ఇస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశవాసులందరికీ అనేకానేక శుభాకాంక్షలు. భారతదేశ గర్వం, కీర్తికి ప్రతీక అయిన ఈ జాతీయ పండుగ.. మీ అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాలి. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సంకల్పం మరింత బలపడాలి' అని ఎక్స్ వేదికగా ప్రధాని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని మోదీ అన్నారు. ఆమె ప్రసంగం ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, రాజ్యాంగ విలువలను రక్షించడానికి, ఇంకా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి వారి నిబద్ధతను బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తుందన్నారు.

# అమెరికాలో కూలిన విమానం

## రన్‌వేపై తలకిందులైన ప్రైవేటు జెట్

**వాషింగ్టన్, జనవరి 26:** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. 8 మందితో వెళుతున్న ప్రైవేటు జెట్ ఈశాన్య రాష్ట్రమైన మైనేలోని బాంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కుప్పకూలిపోయింది. ప్రమాదం జరగగానే మంటలు ఎగిసిపడటంతో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఆదివారం సాయంత్రం 7 గంటల 45 నిముషాలకు మైనేలోని బాంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అవుతుండగా బాంబార్డియర్ ఛాలెంజర్ 600 విమానం కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో 8 మంది ఉన్నారు. ప్రమాదం జరగగానే ఎమర్జెన్సీ ప్రకటించారు. వెంటనే రన్ వేను మూసేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని, ప్రయాణికుల జాడ గురించి ఇంకా తెలియలేదని అధికారులు తెలిపారు. విమానం హోస్టన్ కు చెందిన ఒక కంపెనీపై రిజిస్టర్ అయినట్లుగా సమాచారం. ప్రస్తుతం ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విమానాశ్రయంలో శిథిలాల నుంచి పొగలు పైకి లేస్తున్నాయి.



TGTEL/25/A1737 | NETI SAKSHI

# 'ఫ్రెండ్లీ'ప్రెస్ క్లబ్‌వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలు

- 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పాత్రికేయులు
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సంజయ్..జువ్వాడి నర్సింగరావు





**నేటి సాక్షి - కోరుట్ల(రాధారపు నర్సయ్య)** కోరుట్ల పట్టణంలోని 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ హాజరై జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. అనంతరం వారు పాత్రికేయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పాత్రికేయుల పాత్ర కీలకమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.అలాగే స్థానిక ఎస్సై చిరంజీవి పాల్గొని, మీడియా సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ వేడుకల్లో 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' కార్యవర్గ సభ్యులు ముఖ్రం, కత్తిరాజ్ శంకర్, సంజీవ్, బద్రి సృజన్, శోభన్ రావు, రాజు, గణేష్, హుస్సేన్, శ్రీశైలం, రాధాకృష్ణ, మహేష్ తదితరులు, క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి-మేడిపల్లి:** మేడిపల్లి మండల కేంద్రం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎదలాపురం దయాకర్ మువ్వన్నెల జెండా ఎగరవేశారు భారత్ మాతాకీ జై భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ నిన్ను నన్ను కన్నతల్లి భరతమాత ఒక్కటే నువ్వు నేను బ్రతుకుతున్న భరతభూమి ఒక్కటే అని అన్నారు భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించినటువంటి రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎదలాపురం దయాకర్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రవీణ్ రావు, గౌరవ అధ్యక్షులు లక్ష్మీపతి, రఫీ, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్,సహాయ కార్యదర్శి రహీం, కోశాధికారి అశోక్,కార్యవర్గ సభ్యులు వజ్ర లింగం, గంగనర్సయ్య,రమేష్,అనిల్, చిరంజీవి,ప్రకాష్,వేణు,సాయి, మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిలి దాస్,ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్,మేడిపల్లి గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బిలాల్పూర్ అంగన్వాడికి విద్యా సామగ్రి పంపిణీ



- పిల్లల చదువుకు తోడ్పాటు అందించిన మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్

**నేటి సాక్షి - కోరుట్ల( రాధారపు నర్సయ్య ):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని బిలాల్పూర్ అంగన్వాడి పాఠశాలలో సోమవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఆ సెంటర్ నిర్వాహకురాలు సాయిశ్వరీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా 22వ వార్డు మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ హాజరై అనంతరం జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**పిల్లలకు విద్యా సామగ్రి బహూకరించిన మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్**

అనంతరం అంగన్వాడి కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులకు పలకలు, బలపాలు, పెన్సిళ్లు వంటి విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. చిన్నారులు చిన్న వయసులోనే చదువుపై ఆసక్తి పెంచుకుని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల సమగ్ర అభివృద్ధికి కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరీ పాల్గొని మాట్లాడుతూ, అంగన్వాడి పిల్లల కోసం విద్యా సామగ్రిని అందించిన మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్‌కు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.ఈ వేడుకలో స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీజేపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్:** కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నందు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్.జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పట్టణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ విరాజిల్లడానికి మన రాజ్యాంగమే పునాది అని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని దేశ సమగ్రత కోసం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోందని, 'వికసిత్ భారత్' లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మీలా పాల్వాయి హరీష్ బాబు, డా. కొత్తపల్లి అనిత, పరిపెల్లి రాణి, మారోజు రాంబ్రహ్మం,హన్మంతు రావ్, సిందం శ్రీనివాస్, అరుణ్ లోయ, శివ గౌడ్, మనోహర్ గౌడ్,విజయ్, దెబ్బటి శ్రీనివాస్, పట్టణ బీజేపీ నాయకులు, శక్తి కేంద్రాల ఇన్చార్జ్లు, బూత్ స్థాయి కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెన్నూరులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



- మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ

**నేటి సాక్షి, మంచిర్యాల చెన్నూరు:** చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ,గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనులు, ఉపాధి శాఖామంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,అధికారులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# జేఏసీ ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవం



**నేటి సాక్షి, రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** రాయికల్ ప్రెస్‌క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చింతకుంట సాయికుమార్ జెండాను ఎగురవేసి జాతీయగీతం ఆలపించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి సింగిల్ శంకర్, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ లతోపాటు పాత్రికేయులు మాజీ అధ్యక్షుడు వాసవి రవి, సింగని శ్యామ్ సుందర్, సయ్యద్ రసూల్, ఎనుగంటి రవి, ఇమ్మడి విజయ్ కుమార్, గంట్యాల ప్రవీణ్, గంగాధరి సురేష్, కళ్లెం శ్రీనివాస్, మహ్మద్ షాకీర్, తిరుమల శంకర్, ఓరగంటి భీమరాజు, ఎద్దండి జితేందర్ లతోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఇటిక్యాలలో గణతంత్ర్య దినోత్సవం



**నేటి సాక్షి రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ ఆవరణ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ కొబ్బరి కాయ కొట్టగా, గ్రామ కార్యదర్శి రాజేష్ కుమార్ జాతీయ పతాకమును ఆవిష్కరించారు.. గ్రామంలోని అన్ని కుల సంఘాల భవనం లో సంఘం అధ్యక్షులు జాతీయ పతాకము ఎగురవేశారు.. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వార్డు సభ్యులు బద్దం సుజాత, సురకంటి సరిత, వేల్పుల రమ్య, నిగ భూమేష్, ఉట్నూర్ నరేష్, ఎలేటి లావణ్య, మామిడి లావణ్య నేతుల రాజేందర్, కొక్కెర రాజేందర్ యాదవ్, ఓరగంటి శేఖర్, బిచ్చల ధనంజయ్, మాలాని జాకీర్, గణేష్, కరోబార్ కిషోర్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గ్రామ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల వి. ఓ. ఏ లు, గ్రామ కుల సంఘాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజుబాయి స్మారకార్థంబహుమతుల ప్రధానం.



**నేటి సాక్షి రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గణ తంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు పదివేల రూపాయల విలువ గల బహుమతులను కీ.శే కాకర గంగారం రాజు భాయ్ స్మారకార్థం వారి కుమారుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ కాకర రాజారెడ్డి ఈ బహుమతులను అందజేశారు. ప్రతి సంవత్సరం ఈ బహుమతులను అందజేస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హర్షిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, మల్లేశం, గంగజమున,సత్యనారాయణ,అలీ రాజా, నాగరాజు, తిరుమల గంగాధర్, శివానందం, పద్మజ శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారిచే ప్రశంసా పత్రం

**నేటి సాక్షి - రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా విధులలో మెరుగైన సేవలు అందించినందుకు ప్రశంసాపత్రం అందజేశారు.



రాయికల్ మండలంలో పనిచేస్తున్నRBSK వైద్యురాలు డాక్టర్ కస్తూరి రేవతికి జగిత్యాల జిల్లా వైద్యాధికారి సుజాత చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ చీ శ్రీనివాస్, వడ్డే లింగాపూర్ మెడికల్ ఆఫీసర్ కస్తూరి సతీష్ ఆమెను అభినందించారు.

## కలెక్టర్, జెడ్పి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



నేటి సాక్షి – జగిత్యాల ( రాధారపు నర్సయ్య): 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి. సత్య ప్రసాద్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్‌జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

### గౌరవ వందనం

అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలీసుల గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, డిప్యూటీ సి ఈ వో పి. నరేష్, కలెక్టరేట్ ఏవో షాదబ్ హకిమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ప్రతినిధులకు సన్మానం



**నేటి సాక్షి-మేడిపల్లి :** నూతనంగా ఎన్నుకోబడిన భీమారం మండల లోని మాదిగల సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్‌కి మాదిగ సంఘం ద్వారా సన్మానం చెయ్యడం జరిగింది వీరికి సంఘ సభ్యులు అంబేద్కర్ చిత్ర పఠం బహుమానంగా ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల మాదిగ సంఘం అధ్యక్షుడు జగన్, ఎంఆర్‌పి ఎస్ మండల అధ్యక్షుడు చిలివేరి వెంకటేష్ మాదిగ,తాజా మాజీ నాయకులు మాదిగ కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కలం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం

### జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రధాన కార్యదర్శి వొళ్ళజీ సురేష్



**నేటి సాక్షి నల్లబెల్లి :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కలం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని కలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొమ్మరాజు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి వొళ్ళజీ సురేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. భారత్ మాతాకీ జై భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అధ్యక్షులు కొమ్మరాజు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించినటువంటి రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి వొళ్ళజీ సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన ఈ రాజ్యాంగం వల్లే నేడు సామాన్యుడికి సైతం సమాన హక్కులు, రక్షణ దక్కుతున్నాయని కొనియాడారు. 1950 జనవరి 26న మన దేశం పరిపూర్ణ గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముప్పు కృష్ణ,ఎస్సై గోవర్ధన్, ఏపీఎం సుధాకర్, బొడిగె కిరణ్, పద్దాల మురళి, జహంగీర్ పాషా, పాత్రికేయ మిత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెప రెపలాడిన మువ్వన్నెల జెండా

### రాయికల్ లో ఘనంగా గణతంత్ర్య దినోత్సవం



**నేటి సాక్షి రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ పంచాయతీ కార్యాలయం, మరియు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా ఆకాశంపై రెపరెపలాడింది. రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగార్జున జెండా ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చిరంజీవి జెండాను ఎగరవేసి జాతీయగీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ లు పద్మయ్య, దేవదాస్ మరియు ఎంపీఓ సుష్మ లతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చక్కటి వేషధారణలో చిన్నారులు



**నేటి సాక్షి రాయికల్ (ఇమ్మడి విజయ్ కుమార్):** రాయికల్ పట్టణంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వివిధ పాఠశాలల చిన్నారులు జాతీయ జెండా రంగుల దుస్తులు ధరించి చక్కని వేషాధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అంగన్వాడీ సెంటర్ పిల్లలు మొదలుకొని హై స్కూల్ పిల్లల వరకు భారతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి,సుభాష్ చంద్రబోస్ లాంటి వీరుల వేషాధారణతో చూపరులకు ఆకర్షణగా నిలిచారు. ఇప్పటినుంచి చిన్నారుల్లో దేశభక్తి భావం పెంపొందిందని పలువురు చిన్నారులను అభినందించారు.

# అట్టహాసంగా గణతంత్ర దినోత్సవం







- జగిత్యాల పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండా పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 125 మంది ఉద్యోగులకు ప్రశంస పత్రాలు ప్రదానం



**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో (రాధారపు నర్సయ్య):** జగిత్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ గీతాలాపనతో, సైనిక బ్యాండ్‌ల మధ్య జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, ఎన్.సిసి పరేడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

### రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగం దేశ పౌరులకు సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం గురించి క్షుణ్ణంగా వివరించారు. జిల్లాలో వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, పౌరసేవలు, సంక్షేమ పథకాలు మరియు ఇతర విభాగాల్లో సాధించిన పురోగతిపై ఆయన విభాగాల వారీగా ఉపన్యాసించారు. వ్యవసాయ రంగంలో రైతులకు మద్దతు ధరలు, పంట బీమా, సన్న రకం వడ్లకు బోనస్, రైతు సేవా కేంద్రాలు ప్రభావవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఖరీఫ్-రబీ సీజన్లలో పంటల విస్తీర్ణం పెరిగినట్టు వివరించారు. మార్కెట్ యార్డుల్లో ఎంఎస్.పి చెల్లింపులు పారదర్శకంగా జరిగాయని పేర్కొన్నారు. ఆరోగ్యరంగంలో జిల్లాలో పిహెచ్.సి, విహెచ్.సి, మాతృశిశు ఆరోగ్యం, అంగన్వాడీ సేవలు సమర్థవంతంగా సాగుతున్నాయని తెలిపారు. విద్యా రంగంలో పాఠశాలల మౌలిక సదుపాయాల పెంపు, డిజిటల్ బోధన, లైబ్రరీలు మరియు లాబ్‌ల ఏర్పాటుతో విద్యార్థుల అకాడమిక్ వాతావరణం మెరుగుపడినట్టు వివరించారు. బాలికల విద్య ప్రోత్సహానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, సిసి రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, త్రాగునీటి సరఫరా వంటి పౌరసేవలు అమలు అవుతున్నాయని తెలియజేశారు. పట్టణాభివృద్ధిలో రోడ్లు, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, ట్యాంకుల పునరుద్ధరణ, పారిశుద్ధ్య చర్యలు అమలు అవుతున్నాయని వివరించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన వివిధ ఆయా శాఖల ఉద్యోగులకు ప్రశంస పత్రాలు మరియు బహుమతులు అందజేశారు. 'ప్రతి ఉద్యోగి విధి నిర్వహణ అంటే పవిత్ర బాధ్యత. ప్రజా సేవ అంటే నమ్మకం నిలబెట్టడం' అంటూ పేర్కొన్నారు. ఉద్యోగులు మరింత బాధ్యతగా విధులు నిర్వర్తించి అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలన్నారు. పోలీస్, రెవెన్యూ, విద్య, ఆరోగ్య,మెప్మా, గ్రామపంచాయితీలు,డిఆర్డిఎ, ఐసిడిఎస్ మరియు ఇతర శాఖలు అవార్డులు అందుకున్నాయి.

### ప్రభుత్వ శాఖల స్టాళ్లు ప్రధాన ఆకర్షణ

వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా, పిల్లల దివ్యాశీగుల వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా ), తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, ఎస్సీ, ఎస్టీ, బి. సి మైనార్టీ సంక్షేమ శాఖ, జగిత్యాల జిల్లా పోలీస్ మరియు వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. సంక్షేమ, ఆరోగ్యం, పింఛన్లు, వ్యవసాయం, విద్య, పౌరసరఫరాల పథకాల అమలు వివరాలు, గణాంకాలు, ఫోటో డాక్యుమెంట్స్ ప్రదర్శించబడగా జిల్లా కలెక్టర్ స్టాళ్లను సందర్శించి శాఖల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్టాళ్లను ఆసక్తిగా తిలకించారు. ఈ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులుమరియు ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, కలెక్టరేట్ ఏ.వో షాదబ్ హకిమ్ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సమబంధిత కార్యాలయాల సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే అభివృద్ధి సాధ్యం



**నేటి సాక్షి గజ్వేల్:** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మున్నావర్ అలీ (మున్నా) ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెక్యులరిజానికి ప్రతీకగా నిలిచిన గజ్వేల్ పట్టణంలో అధికార దాహంతో బీజేపీ నేతలు మత రాజకీయాలకు తెరలేపుతున్నారని, టీఆర్ఎస్-బీజేపీ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదవాడి కడుపు నింపాలనే లక్ష్యంతో రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామని వివరించారు. ఇల్లు లేని నిరుపేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా పట్టణ పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో తన వార్డులో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 19వ వార్డు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్నావర్ అలీ ప్రజలను కోరారు.

# అకాడమిక్ గైడెన్స్ కమిటీ సభ్యునికి సన్మానం



**నేటి సాక్షి (కరీంనగర్):** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర అకాడమిక్ గైడెన్స్ కమిటీ సభ్యునిగా నియామకమైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన చిట్నేని శ్రీకాంత్ రావు గారిని కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులకు, విద్యావ్యవస్థకు ఏర్పడుతున్న ఇబ్బందులను పరిశీలించి రాష్ట్ర సంఘానికి నివేదించి తద్వారా అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి విద్యావ్యవస్థలో మార్పులకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో PRTU TS కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి, మర్రి జైపాల్ రెడ్డి పత్రికా సంపాదక వర్గ సభ్యులు అబ్దుల్ జమీల్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముస్కు తిరుపతిరెడ్డి, మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా సభ్యుడు లక్ష్మీనారాయణ సంఘ బాధ్యులు కేతిరి జీవన్ రెడ్డి, ముజీబ్,దొమ్మాట కృష్ణారెడ్డి,అంజద్ తదితరులు పాల్గొన్నారు

# భారత్, పాక్ మ్యాచ్‌పై సందిగ్ధం




మరో రెండు వారాల్లో టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. ఈ మేరకు ఇప్పటికే అన్ని జట్లు తమ స్క్వాడ్‌లతో సిద్ధమయ్యాయి. అయితే, బంగ్లాదేశ్ జట్టు మాత్రం ఈ మెగా టోర్నీ నుంచి తప్పుకుంది. ఇక అప్పటి నుంచి పాకిస్తాన జట్టు వింత ప్రకటనలతో టెన్షన్ పెంచుతోంది. ఇప్పటికే బంగ్లాకు మద్దతుగా టోర్నమెంట్ నుంచి తప్పుకుంటామని పుకార్లు రేకెత్తించడం, ఆపై ఐసీసీ హెచ్చరించడంతో కామ్‌గా స్క్వాడ్‌ను ప్రకటించింది. ఆ తర్వాత మరో కొత్త డ్రామకు తెరలేపింది. ఇప్పటికే బంగ్లాకు మద్దతు పలికి తలనొప్పులు తెచ్చుకున్న పాక్ జట్టు.. ఇప్పుడు సరికొత్త డ్రామకు ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 15న భారత జట్టుతో జరగబోయే మ్యాచ్ నుంచి తప్పుకుంటామని, ఆ మ్యాచ్‌ను బహిష్కరించే ప్లాన్ చేస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి. పాకిస్తాన్ మీడియా నివేదికల మేరకు పీసీబీ చెర్మన్ మొహ్సిన్ నఖ్వీతోపాటు పాక్ ప్రధాని సాబాజ్ షరీఫ్ జరపబోయే సమావేశంలో దీనిపై ఓ నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. బంగ్లాకు మద్దతు తెలిపేందుకే ఇలాంటి నిర్ణయానికి ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాక్ మ్యాచ్ ఫిబ్రవరి 15న శ్రీలంకలో జరగాల్సి ఉంది. అయితే, పాకిస్తాన్ ఈ మ్యాచ్ నుంచి తప్పుకుంటే, ఐసీసీకి భారీగా ఆర్థిక నష్టం కలగనుంది. ఎందుకంటే, భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్ నుంచే ఐసీసీకి భారీగా డబ్బులు సమకూరనున్నాయి. టీ20 ప్రపంచకప్ ఫైనల్, సెమీస్ కంటే కూడా ఈ రెండు జట్లు ఢీ కొనబోయే మ్యాచ్‌లకే భారీగా రేటింగ్ రానుంది. దీనిని ఐసీసీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. మరి ఇలాంటి మ్యాచ్ విషయంలో పాక్ నిర్ణయంతో ఐసీసీ తీవ్రంగా పరిగణించే ఛాన్స్ ఉంది. కఠిన చర్యలు తీసుకోవచ్చు అని తెలుస్తోంది. బంగ్లాదేశ్ జట్టు టీ20 ప్రపంచకప్ 2026 నుంచి తప్పుకున్నప్పటి నుంచి పీసీబీతోపాటు పాక్ మాజీ ఆటగాళ్లు వింత ప్రకటనలతో వివాదాలు సృష్టిస్తున్నారు. బంగ్లాకు మద్దతుగా పాకిస్తాన్ జట్టు కూడా టీ20 ప్రపంచకప్ నుంచి తప్పుకోవాలని మాజీ కెప్టెన్ రషీద్ ఖాన్ సూచించాడు. పాక్ జట్టు తప్పుకుంటే, ఐసీసీతో పాటు భారత్‌కు భారీ నష్టమంటూ తెలిపాడు. ఈ క్రమంలో తాజాగా పాకిస్తాన్ టీం భారత్‌తో మ్యాచ్ నుంచి తప్పుకోవాలని వార్తలు వినిపిస్తున్నాయి. షాబాజ్, మొహ్సిన్ నఖ్వీల మధ్య సమావేశం తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందో చూడాలి.

# మరో అమ్మాయితో చాహల్ డేటింగ్



టీమ్ ఇండియా స్టార్ లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ వ్యక్తిగత జీవితం మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ధనశ్రీ వర్మతో విడాకుల తర్వాత, చాహల్ డేటింగ్ పుకార్లు నెట్టింట షేక్ చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం.. ఈ స్పిన్నర్ పేరు ఒక బిగ్ బాస్ బ్యూటీతో ముడిపడి ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. గత కొంతకాలంగా చాహల్ రిలేషన్‌షిప్ స్టేటస్‌పై సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్‌జే మహవాష్‌తో బ్రేకప్ వార్తల తర్వాత, కొత్త పేరు తెరపైకి వచ్చింది. 2025లో ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకున్న తర్వాత చాహల్ ఒంటరిగా ఉంటున్నారు. ఆ తర్వాత ఆర్‌జే మహవాష్‌తో చాహల్ సన్నిహితంగా ఉన్న ఫోటోలు వైరల్ అయ్యాయి. అయితే, ఇటీవల వీరిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడంతో వీరి మధ్య బంధం ముగిసిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం చాహల్ పేరు "బిగ్ బాస్ 13" ఫేమ్, ప్రముఖ జర్నలిస్ట్ షెఫాలీ బగ్గాతో వినిపిస్తోంది. వీరిద్దరూ కలిసి ఉన్న ఒక వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అందులో ఇద్దరూ బ్లాక్ డ్రెస్ ధరించి కనిపించారు. వీరిద్దరూ పక్కపక్కనే లేకపోయినప్పటికీ, ఒకే వేదికపై కనిపించడంతో వీరి మధ్య ఏదో నడుస్తోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.ప్రస్తుతానికి షెఫాలీ బగ్గా లేదా యుజ్వేంద్ర చాహల్ ఈ వార్తలపై ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. చాహల్ తన క్రికెట్ కెరీర్‌తో పాటు వ్యక్తిగత కారణాల వల్ల నిరంతరం వార్తల్లో నిలుస్తున్నారు. మునుపటి రిలేషన్స్‌పై వచ్చిన వార్తల లాగే, ఇది కూడా కేవలం పుకారు మాత్రమేనా లేక నిజంగానే కొత్త అధ్యాయం మొదలైందా అనేది కాలమే నిర్ణయించాలి. క్రీడాకారుల వ్యక్తిగత జీవితాలపై ఆసక్తి చూపడం సహజమే అయినా, అధికారిక ధృవీకరణ వచ్చే వరకు వీటిని కేవలం ఊహాగానాలుగానే పరిగణించాలి. చాహల్ అభిమానులు మాత్రం ఆయన త్వరగా స్థిరపడాలని కోరుకుంటున్నారు.

# జట్టు ఎంపికలో నిలకడ ఉండాలి

## ఆటగాళ్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయొద్దు

## టీమ్ ఇండియా సీనియర్ స్పిన్నర్ అశ్విన్

భారత తుది జట్టు ఎంపికపై సర్వత్రా చర్చ నడుస్తోంది. తాజాగా టీమ్ ఇండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఈ విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జట్టులో ఒక కీలక ఆటగాడిని పక్కన పెట్టడం అంటే అది 'సర్కస్ ఫీట్' చేయడమేనని, అటువంటి సాహసాలు జట్టుకు నష్టం కలిగిస్తాయని అశ్విన్ హెచ్చరించారు. ప్రస్తుత న్యూజిలాండ్ పర్యటనలో వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ వరుసగా విఫలమవుతుండటంతో అతనిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గత మ్యాచ్‌లలో తక్కువ స్కోరుకే అవుట్ అవ్వడంతో, మూడో టీ20లో అతని స్థానంలో ఇషాన్ కిషన్‌ను తీసుకోవాలని చాలామంది మాజీలు సూచిస్తున్నారు. అయితే, అశ్విన్ మాత్రం దీనికి భిన్నంగా స్పందించారు. ఒకట్రెండు మ్యాచ్‌లలో విఫలమైనంత మాత్రాన శాంసన్ వంటి ప్రతిభావంతుడైన ఆటగాడిని పక్కన పెట్టడం సరైన నిర్ణయం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా అశ్విన్ మాట్లాడుతూ.. "టీమ్ ఇండియా జట్టు ఎంపికలో నిలకడ ఉండాలి. ఒక ఆటగాడికి అవకాశం ఇచ్చినప్పుడు అతనికి తగినన్ని అవకాశాలు కల్పించాలి. కేవలం ఒక ఇన్నింగ్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం అంటే అది సర్కస్ ఫీట్ లాంటిదే అవుతుంది. ఇలాంటి గందరగోళ పరిస్థితులు ఆటగాళ్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. న్యూజిలాండ్ వంటి కఠినమైన జట్లపై ఆడుతున్నప్పుడు జట్టులో స్థిరత్వం చాలా అవసరం" అని పేర్కొన్నారు.







# పాక్ వరల్డ్ రికార్డును సమం చేసిన భారత్

టీమిండియా దూకుడు చూస్తుంటే రికార్డులన్నీ గల్లంతు కావాల్సిందే అనిపిస్తోంది. గౌహతి వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి, 5 మ్యాచ్‌ల సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3-0తో కైవసం చేసుకుంది. అయితే ఈ విజయం కేవలం భారత్‌కు సిరీస్‌ను మాత్రమే అందించలేదు, పొరుగు దేశం పాకిస్థాన్‌కు పెద్ద టెన్షన్ మొదలయ్యేలా చేసింది. గత 8 ఏళ్లుగా పాక్ పేరిట ఉన్న ఒక అరుదైన రికార్డును భారత్ ఇప్పుడు సమం చేయడమే ఇందుకు కారణం.గౌహతిలో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ నిర్దేశించిన 154 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం 10 ఓవర్లలోనే ఊదేశింది. ఈ అద్భుత విజయంతో టీమిండియా వరుసగా 11వ టీ20 సిరీస్‌ను తన ఖాతాలో వేసుకుంది. గతంలో పాకిస్థాన్ జట్టు 2016 నుంచి 2018 మధ్య కాలంలో వరుసగా 11 టీ20 సిరీస్‌లు గెలిచి ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు ఏ ఇతర అగ్రశ్రేణి జట్టు కూడా ఆ రికార్డు దరిదాపుల్లోకి రాలేకపోయింది. కానీ ఇప్పుడు టీమిండియా సరిగ్గా ఆ 11వ సిరీస్ మైలురాయిని తాకి పాక్ రికార్డును సమం చేసింది. మరో సిరీస్ గెలిస్తే అత్యధిక వరుస టీ20 సిరీస్‌లు గెలిచిన ఏకైక జట్టుగా భారత్ చరిత్ర సృష్టిస్తుంది. ఈ పరిణామం పాక్ అభిమానులను, ఆ దేశ బోర్డును ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం భారత్ ఉన్న ఫామ్ చూస్తుంటే ఎవరూ అడ్డుకోలేరనిపిస్తోంది. ముఖ్యంగా ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్ 2026కు ముందు భారత్ ఇలాంటి భీకరమైన ఆట తీరును ప్రదర్శించడం ప్రత్యర్థి జట్లను భయపెడుతోంది. గౌహతి మ్యాచ్‌లో అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ చేసిన విధ్వంసం టీమిండియా బ్యాటింగ్ లోతును చాటిచెప్పింది. బౌలింగ్‌లో కూడా బుమ్రా, రవి బిష్ణోయ్ వంటి వారు అత్యుత్తమ ప్రదర్శనతో కివీస్ పతనాన్ని శాసించారు. వరల్డ్ కప్‌లో భాగంగా ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్-పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. ఈ మెగా పోరుకు ముందు టీమిండియా రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తుంటే, అటు పాక్ జట్టు మాత్రం కెప్టెన్సీ మార్పులు, ప్లేయర్ల ఫామ్ లేమితో సతమతమవుతోంది. ఒకవేళ భారత్ తన తదుపరి టీ20 సిరీస్‌ను కూడా గెలిస్తే, పాక్ రికార్డు కాలగర్భంలో కలిసిపోతుంది. ఈ భయం పాకిస్థాన్ క్రికెట్ సర్కిల్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. ఛాంపియన్ తరహాలో ఆడుతున్న భారత్.. ఈసారి వరల్డ్ కప్ ఫేవరెట్‌గా బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది.

# బుమ్రాకు విశ్రాంతి అవసరమా..?

## మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ తీవ్ర ఆగ్రహం




భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న ప్రతిష్టాత్మక టీ20 సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్‌కు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను పక్కన పెట్టడంపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. "వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్" పేరుతో జట్టు యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆయన ధ్వజమెత్తారు. బుమ్రా ఇప్పుడే సుదీర్ఘ విరామం తర్వాత జట్టుతో కలిశారని, కేవలం ఒక మ్యాచ్ ఆడిన వెంటనే అలసిపోయేంత పనిభారం ఏముందని సూటిగా ప్రశ్నించారు. కీలకమైన సిరీస్ జరుగుతున్నప్పుడు ప్రధాన బౌలర్‌కు విశ్రాంతి ఇవ్వడం వల్ల జట్టు సమతుల్యత దెబ్బతింటుందని, ఇది అభిమానులను నిరాశకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కోసం ఆడే మ్యాచ్‌ల కంటే ఐపీఎల్ లేదా ఇతర లీగ్‌లకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోందని విమర్శించారు. ఒక ఫాస్ట్ బౌలర్ రిథమ్ అందుకోవాలంటే వరుసగా మ్యాచ్‌లు ఆడాలని, ఇలా విడతలవారీగా ఆడిస్తే ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీల్లో ఇబ్బందులు తప్పవని కైఫ్ హెచ్చరించారు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి మాట్లాడుతూ కైఫ్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "అసలు దేనికి విశ్రాంతి? ఏం పని చేశారని ఒత్తిడి అంటున్నారు? మైదానంలో దిగి వికెట్లు తీస్తేనే ఆత్మవిశ్వాసం వస్తుంది. నెట్స్‌లో ఎంత సేపు బౌలింగ్ చేసినా మ్యాచ్ ప్రాక్టీస్ లేకపోతే ప్రయోజనం ఉండదు" అని ఆయన తేల్చిచెప్పారు. సీనియర్లు లేకపోవడం వల్ల యువ బౌలర్లపై అదనపు భారం పడుతుందని, అది వారి ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని విశ్లేషించారు. జట్టు యాజమాన్యం మాత్రం రాబోయే టెస్ట్ సిరీస్‌ను దృష్టిలో ఉంచుకుని బుమ్రాను రొటేషన్ పద్ధతిలో వాడుతున్నట్లు తెలుస్తోంది. అయితే కైఫ్ ఈ వాదనను పూర్తిగా తప్పుబట్టారు. గతంలో కూడా ఇలాంటి ప్రయోగాల వల్లే కీలక సమయాల్లో టీమిండియా చేతులెత్తేసిందని గుర్తు చేశారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్లు ఆడుతున్నప్పుడు కేవలం బౌలర్లకు మాత్రమే ఎందుకు ఆంక్షలు విధిస్తున్నారని ఆయన నిలదీశారు. సోషల్ మీడియాలో కూడా కైఫ్ వ్యాఖ్యలకు అనూహ్య స్పందన లభిస్తోంది. సొంతగడ్డపై సిరీస్ గెలవాల్సిన సమయంలో ఇలాంటి నిర్ణయాలు సరికాదని క్రికెట్ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. బుమ్రా లేని లోటు బౌలింగ్ విభాగంలో స్పష్టంగా కనిపిస్తోందని, కివీస్ బ్యాటర్లను కట్టడి చేయడంలో భారత బౌలర్లు తడబడుతున్నారని విశ్లేషకులు అంటున్నారు. ఈ వివాదంపై టీమ్ మేనేజ్‌మెంట్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# వైభవ్ సూర్యవంశీపై యువీ బోల్డ్ ప్రిడిక్షన్

కేవలం 14 ఏళ్ల వయసులోనే తన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరిచిన యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై టీమిండియా లెజెండ్ యువరాజ్ సింగ్ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రస్తుతం జింబాబ్వే ఆతిథ్యమిస్తున్న యు19 వరల్డ్ కప్ 2026లో వైభవ్ అద్భుతంగా రాణిస్తున్నాడు. సూపర్ సిక్స్ దశలో భారత్.. జింబాబ్వే (జనవరి 27), పాకిస్థాన్ (ఫిబ్రవరి 1) జట్లతో తలపడనున్న నేపథ్యంలో ఐసీసీ సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియోలో యూవీ వైభవ్ గురించి తన అభిప్రాయాలను పంచుకున్నాడు. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ సాధారణంగా ఎవరినీ అంత తొందరగా మెచ్చుకోడు. కానీ వైభవ్ సూర్యవంశీ ఆటతీరు చూశాక యువరాజ్ తనను తాను ఆపుకోలేకపోయారు. "వైభవ్ ఒక అసాధారణమైన టాలెంట్ పర్సన్. అతని ఆటలో నాకు బాగా నచ్చింది ఏమిటంటే.. భయం లేని తన సహజ సిద్ధమైన ధోరణి. నెట్స్‌లో వేగంగా వచ్చే బౌన్సర్లను అతను ఎదుర్కొంటున్న తీరు అద్భుతం. మెడ దగ్గరకు వచ్చే బంతులను కూడా హుక్ లేదా పుల్ షాట్లు ఆడటానికి అతను ఏమాత్రం సంకోచించడం లేదు. పెద్ద జట్లపై కూడా అతను ఇలాగే స్థిరంగా ఆడితే, భారత్‌కు ఒక గొప్ప ఆటగాడు దొరికినట్లే" అని యువరాజ్ సింగ్ ప్రశంసించారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే తన పేరిట అనేక రికార్డులను లిఖించుకున్నాడు. 2025 ఏప్రిల్‌లో కేవలం 14 ఏళ్ల వయసులోనే రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేసిన అతను, గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో సెంచరీ చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా, భారత్ తరపున అత్యంత వేగవంతమైన ఐపీఎల్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. ఆ సీజన్‌లో 252 పరుగులు చేసి సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్ అవార్డును కూడా అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న యు19 వరల్డ్ కప్‌లో కూడా వైభవ్ తన జోరును కొనసాగిస్తున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన గత మ్యాచ్‌లో కేవలం 23 బంతుల్లోనే 40 పరుగులు చేసి భారత్‌కు శుభారంభాన్ని ఇచ్చాడు. ఆయుష్ మాత్రే నేతృత్వంలోని భారత జట్టు ఇప్పుడు సూపర్ సిక్స్ దశలోకి అడుగుపెట్టింది. ఈ దశలో వైభవ్ బ్యాటింగ్ కీలకం కానుంది. కేవలం 14 ఏళ్లకే అటు ఐపీఎల్‌లో, ఇటు అంతర్జాతీయ వేదికలపై రికార్డుల వేట సాగిస్తున్న వైభవ్ గురించి యువరాజ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# రవితేజ కొత్త మూవీ ఇరుముడి

మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నారని సమాచారం. సెన్సిటివ్, క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్నది అభిమానుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.



# సెలెక్టెడ్‌గానే ఐటమ్ సాంగ్స్ చేస్తా

ఒకప్పుడు సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. ఇప్పుడు అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెప్పులేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు. ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు 'హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు' అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక్ వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం. తెలుగులో లేడీ ఓరియెంటెడ్ సినిమా 'మైసా'లో కీలక పాత్రలో నటిస్తుండగా, విజయ్ దేవరకొండ 14వ సినిమాలోనూ హీరోయిన్‌గా ఎంపికైంది. మరోవైపు బాలీవుడ్‌లో 'కాక్‌టెయిల్ 2' వంటి పెద్ద ప్రాజెక్ట్‌లో నటిస్తోంది. నటిగా, డాన్సర్‌గా తనను తాను విభిన్నంగా ప్రెజెంట్ చేసుకుంటూనే, అవసరమైతేనే ఐటం పాటలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలన్నదే రష్మిక స్ట్రాటజీగా కనిపిస్తోంది.




# తరుణ్ భాస్కర్ ఓం శాంతి శాంతి శాంతిః

తనపై పెత్తనం చెలాయించే భర్తకి ఓ భార్య ఎలా బుద్ధి చెప్పింది.. అతడి అహంకారాన్ని ఎలా అణిచింది అనే నేపథ్యంలో సాగే కథ 'ఓం శాంతి శాంతి శాంతిః'. తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన ఈ సినిమాని ఏఆర్ సజీవ్ తెరకెక్కించారు. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. బ్రహ్మాజీ, సురభి ప్రభావతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 30న థియేటర్లలోకి రానుంది.

# మరోసారి పోలీసు అధికారిగా.. రాణిముఖర్జీ





మహిళల అక్రమ రవాణా.. కిడ్నాప్ లాంటి అంశాలతో రూపొంది మంచి హిట్ బొమ్మ అనిపించుకున్నాయి 'మర్దానీ' చిత్రాలు. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్ రాజ్‌ఫిల్మ్స్ నిర్మించిన ఈ సినిమాలు ఇప్పటికే రెండు భాగాలుగా విడుదలై ప్రేక్షకుల్ని మెప్పించాయి. తాజాగా ఈ ఫ్రాంచైజీలో 'మర్దానీ 3' రాబోతోంది. రాణి ముఖర్జీ మరోసారి పోలీసు అధికారిణి శివానీ రాయ్ పాత్రలో కనిపించనున్నారు. జనవరి 30న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# చిత్రపరిశ్రమకు వచ్చే వారిని ప్రోత్సహించాలి

## ఇక్కడ కాస్ట్ కౌచింగ్ అంటూ ఏదీ లేదు




సినిమా ఇండస్ట్రీలోకి వచ్చి పనిచేస్తానని ఏ ఆడబిడ్డ, మగబిడ్డ అయినా అంటే వారిని ప్రోత్సహించి పంపాలని, తెలుగు సినీ ఇండస్ట్రీ గొప్పదని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. జీవితాంతం ప్రేక్షకులను అలరిస్తూనే ఉంటానని తెలిపారు. ఆయన కీలక పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' భారీ విజయాన్ని అందుకుని రూ.300 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో చిరంజీవి మాట్లాడారు. మళ్లీ విజయోత్సవాలను జరుపుకొనే వైభవాన్ని తీసుకొచ్చిన ఘనత దర్శకుడు అనిల్ రావిపూడికి దక్కుతుంది. ఇంతటి ఘన విజయాన్ని అందించిన తెలుగు సినీ ప్రేక్షకులకు ధన్యవాదాలు. సినిమా టీమ్ విజయానందాన్ని అనుభవిస్తుంటే, నాకూ సంతోషంగా ఉంది. అనిల్‌ను చూస్తుంటే రాఘవేంద్రరావుగారు గుర్తుకు వచ్చేవారు. రోజూ సెట్‌లో వినోదాన్ని పంచేవారు. ఈ మూవీ షూటింగ్‌కు వెళ్తుంటే ఎంతో ఆనందంగా ఉండేది. ప్రతి సినిమా కష్టపడి పనిచేస్తాం. కానీ, కొన్ని సినిమా ఫలితాలు ఉత్సాహాన్ని ఇస్తాయి. అలాంటిదే ఈ మూవీ. ఈ సంక్రాంతికి దాదాపు అన్ని సినిమాలను ఆదరించారు. సినిమాలో వెంకీ ఉండాలని కోరుకున్నా. దాన్ని అనిల్ సాకారం చేశాడు. ఎంత పెద్ద స్టార్-నైనా హ్యాండిల్ చేసే సామర్థ్యం అనిల్ రావిపూడికి ఉంది. మళ్లీ అనిల్‌తో చేసే అవకాశం మా ఇద్దరిలో ఎవరికి వస్తుందో చూడాలి.' ఇక నా కుమార్తె ఇండస్ట్రీలోకి వస్తానంటే ప్రోత్సహించిన తొలి వ్యక్తి మా అబ్బాయి రామ్‌చరణ్. 'రంగస్థలం' కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేసింది. కష్టం ఒక్కటే ఆయుధమని తెలుసుకున్న వ్యక్తి నా కుమార్తె సుస్మిత. సినీ ఇండస్ట్రీ అద్దంలాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితాన్నే ఇస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలన్నారు.. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు. నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది. ఇందులో చేసిన ప్రతి నటుడు, సాంకేతిక నిపుణుడు ఎంతో ఉత్సాహంగా నటించారు. నయనతార సినిమాలో చేయడమే కాదు, ప్రమోషన్స్ కూడా చేసింది. ఆ మెరిట్ కూడా అనిల్‌కే దక్కుతుంది. సినిమా పరుగులు పెట్టడానికి ఎడిటర్ తమ్మిరాజు కారణం. ఇటీవల ఒకామె మాట్లాడిన వీడియో చూసి, భావోద్వేగానికి గురయ్యా. 'ఏమయ్యా.. చిరంజీవి ఎప్పటి నుంచో కష్టపడుతూనే ఉన్నావు. మమ్మల్ని ఆనందింపజేయడానికి ఓపిక ఉన్నా లేకపోయినా ఇప్పటికీ అలాగే పనిచేస్తున్నావు. డబ్బుల కోసం నువ్వు పనిచేస్తున్నావని నేను అనుకోను. నువ్వు ఇలా కష్టపడుతుంటే నాకు బాధగా ఉంది' అని అన్నారు. నిజంగా ఆ తల్లికి ఈ సభాముఖంగా ధన్యవాదాలు చెబుతున్నా. చిరంజీవి మమ్మల్ని అలరించాలనే కోరుకునే మీ పాజిటివ్ ఎనర్జీ నుంచే నాకు ఈ శక్తి వస్తోంది. ఈ జన్మ ఉన్నంత వరకూ మిమ్మల్ని అలరిస్తూనే ఉంటాను అని చిరంజీవి అన్నారు.

Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 9666052221

# సమాన హక్కులను కల్పించిన భారత రాజ్యాంగం

- టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు
- జిల్లా కార్యాలయంలో ఘనంగా గణ తంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు):** ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం భారత రాజ్యాంగం అని టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి, స్వీట్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మనం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న అన్నారు. ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి గణతంత్ర రాజ్యంగా అవతరించిందని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ రోజును మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం అని వివరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాత్రికేయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, నరేష్, శ్రీకాంత్, తాండ్ర శంకర్ గౌడ్, జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు వేణుగోపాల్, అంజయ్య, స్వామి, లక్ష్మారెడ్డి, ఆనంద్, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# మానవతా హృదయంతో ముందుకొచ్చిన సారికా రెడ్డి



**నేటి సాక్షి గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డుకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దుర్గి ప్రశాంత్ అకాల మరణం గ్రామాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తిని అకస్మాత్తుగా కోల్పోవడంతో మృతుడి కుటుంబం తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న శ్రీమతి ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి గారు మానవతా దృక్పథంతో స్పందించారు. బాధిత కుటుంబ పరిస్థితిని గుర్తించి ఆమె తనవంతుగా రూ.10,000/- (పది వేల రూపాయలు) నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. క్లిష్ట సమయంలో అందిన ఈ సహాయం కుటుంబానికి కొంతైనా ఊరటనిస్తుందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఇలాంటి విషాద సమయంలో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలవడం ఆమె మానవతా భావానికి నిదర్శనమని ప్రశంసించారు. సమాజంలో పరస్పర సహకారం, మానవత్వం ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి చాటిచెప్పిందని వారు అన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



- గ్రామ గ్రామాన ఎగరవేసిన జాతీయ జెండాలు....

**నేటి సాక్షి,నారాయణపేటల(ఇమామ్‌సాబ్ ):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిన్నారం గ్రామంలో పంచాయతీ ఆఫీస్ దగ్గర రైతు వేదిక, ప్రభుత్వ పాఠశాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వమ్మ,ఉప సర్పంచ్ రఘుపతి రెడ్డి , గ్రామ వార్డు సభ్యులు నంగి గోవిందమ్మ, డి. మంగమ్మ యూ. రాకేష్, నరసింహ, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 10 టన్నుల నకిలీ హటీ పత్తి విత్తనాలు పట్టివేత

- రూ.1 కోటి విలువైన నకిలీ హటీ పత్తి విత్తనాలు
- నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్
- అక్రమ నకిలీ పత్తి విత్తనాల వ్యాపారంపై ఉక్కుపాదం జిల్లా ఎస్పీ...



**నేటి సాక్షి,నారాయణపేట(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలో రైతులను మోసం చేస్తూ నకిలీ హెటీ పత్తి విత్తనాలను అక్రమంగా విక్రయిస్తున్న వారిపై నారాయణపేట జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. సోమవారం నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పత్రిక సమావేశం నిర్వహించి, జిల్లాలో పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాల వివరాలను వెల్లడించారు. సాయంత్రం నారాయణపేట మండలం బండగొండ గ్రామం మరియు కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామంలలో జిల్లా పోలీసులు, టాస్క్ ఫోర్స్ ప్రత్యేక పోలీసు బృందం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో, సుమారు రూ.1 కోటి విలువైన 10 టన్నుల (100 క్వింటాళ్ల) నకిలీ హటీ పత్తి విత్తనాలను నిందితులైన తండ్రీకొడుకుల ఇళ్ల నుండి మరియు వారి స్వాధీనంలో నుంచి స్వాధీనం చేసుకున్నారు.

### నిందితుల వివరాలు:

ఎ1: వి. బాలకృష్ణ నాయుడు,
నివాసి: భూనీడ్ గ్రామం, కొత్తపల్లి మండలం, నారాయణపేట జిల్లా. ఎ2: శశివర్ధన్ నాయుడు,
నివాసి: భూనీడ్ గ్రామం, కొత్తపల్లి మండలం, నారాయణపేట జిల్లా. ఈ ఘటనకు సంబంధించి నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు, మద్దూరు పోలీస్ స్టేషన్‌లో మరో కేసు చొప్పున మొత్తం రెండు కేసులు నమోదు చేయబడినట్లు ఎస్పీ తెలిపారు.

విచారణలో, నిందితులు నకిలీ హెటి పత్తి విత్తనాలను అక్రమంగా రవాణా చేసి, నారాయణపేట జిల్లాలో రైతులకు అధిక ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు పొందుతున్నట్లు తేలింది. ఎ1 నిందితుడు గతంలో మద్దూరు, నర్వ మరియు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఆ కేసులన్నీ ప్రస్తుతం కోర్టుల్లో విచారణలో ఉన్నాయి.

### ఎస్పీ హెచ్చరిక....

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మాట్లాడుతూ... వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారంలో ఎవరైనా పాల్గొంటే, రవాణా చేసినా, సరఫరా చేసినా లేదా అధిక ధరలకు విక్రయించినా, వారిపై చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ప్యాకింగ్ లేని లేదా అనుమానాస్పద విత్తనాలను కొనుగోలు చేయవద్దని, నకిలీ విత్తనాల వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ... ఇప్పుడు పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాలు సుమారు మూడు మండలాల్లో పంటలు వేయడానికి సరిపడే పరిమాణంలో ఉన్నాయని తెలిపారు. రైతులు గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ షాపులలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని, లాట్ నెంబర్ ఉన్న విత్తనాలనే కొనాలని సూచించారు. ఎక్కడైనా అక్రమంగా నకిలీ విత్తనాలు అమ్మితే వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

### అభినందనలు:....

ఈ కేసును విజయవంతంగా ఛేదించినందుకు, డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో సమర్థవంతంగా పనిచేసిన నారాయణపేట మరియు కోస్గి సీఐలు, శివశంకర్, సైదులు, నారాయణపేట రూరల్ మరియు మద్దూరు ఎస్‌ఐలు విజయ్ కుమార్, రాముడు, టాస్క్ ఫోర్స్ ఎస్‌ఐ పురుషోత్తం, ప్రత్యేక పోలీసు బృందం మరియు వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ అభినందించారు.

# చిలుకూరులో రిపబ్లిక్ డే



**నేటి సాక్షి, చిలుకూరు:** చిలుకూరు మండలం పోలీస్ స్టేషన్లో జాతీయజెండా ఎగరవేసిన సబ్‌ఇన్స్పెక్టర్. హనుమాన్‌నాయక్ సోమవారం రిపబ్లిక్ డే దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా ఆకాశంపై రెపరెపలాడింది. చిలుకూరు మండల పోలీస్ స్టేషన్లో జెండా ఎగరవేసి జాతీయ ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ లు వెంకటేశ్వర్లు, చారి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేళ రక్తదానం



**నేటిసాక్షి-మేడిపల్లి:** భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన ఆర్మూర్ లక్ష్మి, అనారోగ్యంతో కరీంనగర్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న సంకుల ప్రవీణ్, రాజా,11వసారి, బండి ప్రతీప్, కంచి అశోక్,మొదటిసారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటారు. 77వ గణతంత్ర దినోత్సవ రోజున రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని రక్తదాతలు తెలిపారు.

# రాజ్యాంగ విలువలే మార్గదర్శకం

## గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకావిష్కరణ చేసిన మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్



**నేటి సాక్షి గజ్వేల్ :** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయడమే గణతంత్ర దినోత్సవానికి నిజమైన గౌరవమని తెలిపారు. స్వచ్ఛత, పారదర్శకత, ప్రజా సంక్షేమమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎన్.సి. రాజమౌళి, మాజీ వైస్ చైర్మన్ శ్రీ జకీయోద్దీన్, మాజీ కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కార్యాలయ సెక్షన్ హెడ్‌లు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ గీతాలాపనతో పాటు దేశభక్తి నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలు ఉవ్వెత్తున ఎగిసిపడగా, వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

# అంగన్వాడీ టీచర్‌కు ఉత్తమ సేవా పురస్కారం



**నేటి సాక్షి-మేడిపల్లి:** మేడిపల్లి మండలకేంద్రంలోని అంగన్వాడీ 2 కేంద్రంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న మెట్టు ధనలక్ష్మి, సోమవారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకలలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించారు అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆట, పాటలతో పాటు మంచి విద్యను అందించడమే కాకుండా గర్భవతులకు బాలింత తల్లులకు సకాలంలో పౌష్టికాహారం అందించి విధులు సక్రమంగా నిర్వహించి నందుకు తను చేసిన సేవలు గుర్తించిన అధికారులు ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేయగా. ధనలక్ష్మి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

# విద్యార్థులకు టిషర్ట్‌లు వితరణ ...



**నేటి సాక్షి - రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం అడగగానే నేనున్నాను అని ముందుకు వచ్చిన గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి వంగరి సురేష్ విద్యార్థిని, విద్యార్థులకు...55 టీషర్ట్ లను దాదాపు 13 వేల రూపాయల విలువ గల టీషర్ట్ లను ప్రదానం చేశారు. ఈ సందర్బంగా సురేష్ మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలకు ఇలా ఏదోరకంగా సేవా చేసే అవకాశం లభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం టిషర్ట్ దాత వంగరి సురేష్ ను స్థానిక నాయకులు సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్, ఉపసర్పంచ్ ఎండీ చాంద్ పాషా, ప్రధానోపాధ్యాయులు జూపెల్లి తిరుమలరావు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు జోగినిపెల్లి సౌజన్య తిరుపతి గౌడ్, మ్యాకల పురుషోత్తం, మ్యకల శారద, కొమురెల్లి శరత్, కచ్చాకాయల వనిత, ముల్క విజయేంద్ర ప్రసాద్, మ్యాకల రాజు, మంగళరాపు గంగాధర్, మారంపెల్లి లత-గంగారాం, పంచాయతీ కార్యదర్శి వేణు గోపాల్, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మురుగుజ్జులకు సంక్షేమపథకాలు వర్తింపజేయాలి

**ఉద్యోగ అవకాశాలు కల్పించాలి....**

**బాధితుడు రాజశేఖర్....**



**నేటి సాక్షి నారాయణపేట,(ఇమామ్ సాబ్ ):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మురుగుజ్జులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని మరుగుజ్జు బాధితుడు రాజశేఖర్ తెలిపారు. సోమవారం నాడు మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు పథకాలను మురుగుజ్జులకు వర్తింపచేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# రెప రెపలాడిన మువ్వన్నెల జెండా

**చిలుకూరులో ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవం**



**నేటి సాక్షి, చిలుకూరు:** చిలుకూరు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ పంచాయతీ కార్యాలయం, మరియు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం రిపబ్లిక్ డే దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా ఆకాశంపై రెపరెపలాడింది. చిలుకూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ధ్రువ కుమార్ జెండా ఎగరవేసి జాతీయగీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ లు శ్వేత సీతయ్య. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిలుకూరు వాసికి నంది అవార్డు

**మెగా బ్లడ్ డొనేషన్ ట్రస్ట్ స్థాపించిన. కస్తూరి సురేష్**



**నేటి సాక్షి చిలుకూరు:** 25వ తారీకు ఆదివారం హైదరాబాద్ అమిరపేట శ్రీనగర్ కాలనీ లోని శ్రీ సత్య సాయి నిగామగమనం ఆడిటిరియం లో కస్తూరి సురేష్ స్థాపించిన మెగా బ్లడ్ డొనేషన్ ట్రస్ట్ మరియు ఎవశ్రీజూఅఅస్త్ర ఝఅఎం ɿతీబర్ ద్వారా చేసిన సేవలను గుర్తించి రుద్ర హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లో యాక్టర్ సమీర్ మరియు హైదరాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ తేజావత్ రాందాస్ గారి చేతుల మీదుగా నంది అవార్డ్ మరియు All in one talent అవార్డ్ ఇవ్వడం జరిగింది నా స్నేహితులు రేపాకుల నరేష్ మరియు జీ=ఖ నాయుడు గార్లకి కూడా ఈ అవార్డ్ దక్కింది.. ఈ అవార్డ్ కోసం మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి మా ధన్యవాదములు మరి ముఖ్యంగా రుద్ర హెల్పింగ్ ఫౌండేషన్ వీణ రుద్ర శ్రీనివాస్ గారు మరియు అల్లం రవి అన్న మరియు నాగసాయి అన్న మరియు రమాదేవి గారు వీరికి మా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము అని తెలిపారు

# సిరికొండ పాఠశాలకు సౌండ్ సిస్టం విరాళం

- **ప్రవాస భారతీయుడు శనిగారపు అశోక్ సేవాభావానికి అభినందనలు**



**నేటి సాక్షి - కథలాపూర్(రాధారపు నర్సయ్య):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో సేవాభావం చాటుకున్న కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు శనిగారపు అశోక్ (ఇజ్రాయిల్) సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.50,000 (యాభై వేల రూపాయల) విలువైన సౌండ్ సిస్టంను విరాళంగా అందజేశారు.

**పాఠశాల ఋణం తీర్చుకునే భాగ్యం**

తాను చదువుకున్న పాఠశాల ఋణం తీర్చుకునే భాగ్యం కలిగిందని..తనకెంతో అందించిన పాఠశాలకు ఈ సౌండ్ సిస్టంను ఆయన అన్నయ్య కుమారుడు శనిగారపు నితీష్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ ముదాం రవి, ఉపసర్పంచ్ చిట్యాల మల్లయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకిని శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందానికి అందజేశారు.

**హృదయపూర్వక కృతజ్ఞతలు**

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల సమావేశాలు, కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడే సౌండ్ సిస్టంను అందించిన శనిగారపు అశోక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు అశోక్‌ను ఘనంగా అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని శనిగారపు అశోక్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకిని శ్రీనివాస్ ఉపాధ్యాయులు వనతడుపుల రవికుమార్, శేఖర్‌రావు, గ్రామ సర్పంచ్ ముదాం రవి, ఉపసర్పంచ్ చిట్యాల మల్లయ్య, కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, గాండ్ల స్వామి, శనిగారపు నితీష్, గాంధారి శ్రీనివాస్, బత్తుల నరేష్, మ్యాదరవేని రామాంజనేయులు, నీలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి లో 77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**నేటి సాక్షి - రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్):** పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ బాలే శేఖర్ అధ్యక్షత వహించారు. విద్యార్థులు నిర్వహించిన కరాటే ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 200 మందికి పైగా విద్యార్థులు వివిధ వేషధారణలతో జాతీయ భావాన్ని చాటారు. శంబాజీ నృత్య ప్రదర్శన, పహల్గాం ఘటనను కనులకు కట్టినట్టుగా చూపిన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. 'సేవ్ వాటర్' అంశంతో చేసిన థీమ్ డాన్స్, జానపద నృత్యాల ప్రదర్శనలు సందడి చేశాయి. తెలంగాణ తల్లి, భరతమాత, రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి పాత్రల్లో విద్యార్థుల ఏకపాత్ర అభినయాలు ప్రశంసలు అందుకున్నాయి.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. వేడుకలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా ముగిశాయి. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వాడ వాడల రెప రెప్పలాడిన మువ్వన్నెల జెండా

- **జగిత్యాల జిల్లాలో ఘనంగా "గణతంత్ర" వేడుకలు**



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు):** జగిత్యాల జిల్లాలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరెట్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ జెండా ఎగురావేశారు.పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండా ఎగురవేయగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అంబేద్కర్ చౌరస్థలో జెండాను ఎగురావేయగా, ఇందిరా భవన్ లో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, పాత బస్టాండ్ చౌరస్థలో బీజేపీ నాయకులు సిపెల్లి రవీందర్, ఏసి ఎస్ రాజు, అరవ లక్ష్మి లు, జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డాక్టర్. సుజాత,పోలీస్ స్టేషన్లలో స్లేట్ హైస్కూల్, సూర్యగ్లోబల్ స్కూల్, అకాడమీక్ హైట్స్ పాఠశాల,జగిత్యాల ప్రభుత్వ కొత్తవాడ హైస్కూల్,జగిత్యాల, మెట్పల్లి, కోరుట్ల, రాయికల్, ధర్మపురి మున్సిపల్ వార్డుల్లో జెండా వందనం పండుగ సందర్బంగా జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణి చేశారు. గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురావేశారు.జగిత్యాల పట్టణంలోని పూరానిపేట గాంధీ విగ్రహం వద్ద అవారి శివకేసరి బాబు జెండా ఎగురవేయగా చెట్ల రవీందర్, కైలాసం, నలుమాస్ గంగాధర్, చెట్ల జానకి, బట్టు సుజాత, జక్కం సరితలు పాల్గొన్నారు.జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాస్ రావు,ఎం డీ ఇమ్రాన్, ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి,ఎన్నం కిషన్ రెడ్డి లు జెండా ఎగురావేశారు.కలెక్టరెట్, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో చిన్నారులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరించాయి.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- **విద్యార్థుల ర్యాలీ........**



**నేటి సాక్షి నారాయణపేట ఇమామ్ సాబ్):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం నాడు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మరికల్ పోలీస్ స్టేషన్ సిఐ కార్యాలయంలో సిఐ భగవంతు రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా మరికల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మరికల్ ఎస్సై రాములు ఆధ్వర్యం లో జాతీయ జెండాను ఎగరవేశారు. మరికల్ యూవక మండలి కార్యాలయం వద్ద అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మండల తాసిల్దార్ రామకోటి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా మండల ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. తలయం వద్ద గంత పాలకుడు మల్లికార్జున ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండాలను అధికారులు ఎగరవేశారు. మరికల్ సిఐ కార్యాలయం వద్ద విద్యార్థులకు నోటు పుస్తకాలను పెన్నులను మరికల్ సీఐ భగవంతు రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మరికల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీలు, ముగ్గుల పోటీలో విజయం సాధించిన వారికి బహుమతులను మండల ఎంపీడీవో పృథ్వీరాజ్ అద్వార్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య, ఉప సర్పంచ్ కాజా, మరికల్ గ్రామ అఖిలపక్ష నాయకులు ఏస్. సూర్య మోహన్ రెడ్డి , వీర బసంత్ కుమార్, మరికల్ ఇవ్వకమండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,వీరన్న, మరికల్ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, మరికల్ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ సీమ శివకుమార్, పోలేము నీ రామకృష్ణ, పి చంద్రశేఖర్, టైసన్ రాఘవేంద్ర, రామకృష్ణారెడ్డి, పెంట మీద రఘు, గొల్ల రాజేష్ కుమార్, బొంత మొగులయ్య, గోవర్ధన్, మరికెల్ గ్రామ వార్డు సభ్యులు, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జూపాడుబంగ్లా కెజిబివి స్కూల్ లో వ్యాసరచన పోటీలు




- గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం అందజేసిన సీఐ టీ సుబ్రమణ్యం

**నేటి సాక్షి జూపాడుబంగ్లా:** జూపాడుబంగ్లా కెజిబివి స్కూల్ లో స్వాతంత్ర వేడుకలు చాలా గొప్పగా ఘనంగా జరిగాయి.. స్వాతంత్ర్యం వేడుకలకు ముఖ్య అతిథిగా రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం హాజరయ్యారు. ఘనంగా స్వాతంత్ర వేడుకలు సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలి.. నందికొట్కూరు రూరల్ సీఐ టి సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం రమేష్ బాబు ఆధ్వర్యంలో కేజీబీవీ, ఖజూంఫ్తీ ఆర్ పాఠశాల లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన నందికొట్కూరు రూరల్ సీఐ టి సుబ్రహ్మణ్యం స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను భంగం కలిగించకుండా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ బాబు, కే జిబివి ఏపీ ఎస్ ఆర్ ప్రిన్సిపాల్స్,సత్యనారాయణ మూర్తి, ఏశోద మరియు ఏ ఎస్ ఐ సంజీవ, సీపీఐ మండల నాయకులు మాగబుల్ బాషా,రాజు, నలీమ్ లు పాల్గొన్నారులితంగేడంచ స్వర్ణ గ్రామ సచివాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి

**రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం మాట్లాడుతూ**

మహనీయుల త్యాగ ఫలితం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ సర్వేపల్లి రాధాకృష్ణ వంటి అనేక మహనీయుల త్యాగాలను నేటి తరం వారు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని,విద్యార్థులు మరియు పెద్దలు ప్రతి ఒక్క పౌరులు,భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన భారతదేశ ప్రభుత్వం ఆమోదించిందని భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం 12 ఆర్టికల్స్ను తయారుచేసి స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వం 18 భాషలను గుర్తించి హక్కులను కలిగి ఉన్న భారత రాజ్యాంగం పట్ల శ్రద్ధ ఆసక్తి కలిగి ఉండాలని విద్యతోపాటు మానవతా విలువలు తెలుసుకోవాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు పట్టిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వహస్తాలతో రచించారని విద్యార్థులకు, పెద్దలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే తమ విధులను నిర్వర్తించాలని ఇక్కడికి వచ్చిన వారందరికీ అందరికీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు అని తెలుపడం జరిగింది .

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**నేటి సాక్షి - మెట్‌పల్లి(దామ రాజేష్):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి పట్టణం లో సుజిత్ రావు నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుందని ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణం రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ సుజిత్ రావు ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,రాష్ట్ర సేవాదళ్ సెక్రెటరి అందె మారుతీ, కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబ్బుదిన్ పాషా,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# పాములపాడులో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**నేటి సాక్షి, పాములపాడు:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాములపాడు మండలంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.

మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ జి. సుభద్రమ్మ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పి. తిరుపాలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం వద్ద ప్రిన్సిపాల్ ఎం. రాజ్యలక్ష్మి, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద హెచ్ఎం ఎన్. శ్రీధర్ రెడ్డి, శ్రీ వివేకానంద విద్యా విహార్ హై స్కూల్ వద్ద కరస్పాండెంట్ ఆర్.ఎస్.ఆర్. గోపాల్, గ్రంథాలయం వద్ద లైబ్రరీ రియల్ సి.వి. కృష్ణారెడ్డి, వేంపెంట గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ వై. మాణిక్యమ్మ తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



**అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమం**

ఈ సందర్భంగా పాములపాడులోని భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీల జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు ఆధ్వర్యంలో "రాయలసీమ వెనుకబాటుతనం – మన కర్తవ్యం" అనే కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నల్లమల అబ్రహం, కలబండి అంకన్న, బీజేపీ మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, జిల్లా నాయకుడు చల్లా దామోదర్ రెడ్డి, సోషల్ వర్కర్ కలపండి నాగరాజు, బీసీ సంఘం నాయకుడు జి. సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. లింగాల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

**అంగన్వాడీ కేంద్రాలకు కుక్కర్లు పంపిణీ**

వేంపెంట గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంత రెడ్డి, టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు వై. దానమయ్య తదితరులతో కలిసి 7 అంగన్వాడీ కేంద్రాలకు కుక్కర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ జి. సుభద్రమ్మ, డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబు, ఎస్ఐ పి. తిరుపాలు, కేజీబీ ప్రిన్సిపాల్ ఎం. రాజ్యలక్ష్మి, జడ్పీ హెచ్ఎం ఎన్. శ్రీధర్ రెడ్డి, శ్రీ వివేకానంద విద్యా విహార్ కరస్పాండెంట్ ఆర్.ఎస్.ఆర్. గోపాల్, గ్రంథాలయ అధికారి సి.వి. కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగం చూపించిన మార్గంలో నడుచుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు వినమ్ర నివాళులు అర్పిస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రతి భారతీయుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, కేజీబీ విద్యాలయ ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, వీఆర్వోలు, డీలర్ల సంఘం నాయకులు, గ్రామ వార్డ్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ సాధన హక్కుల సమితి

- ప్రజా సంఘాల నాయకుల పిలుపు

**నేటి సాక్షి, పాములపాడు:** రాయలసీమ వెనుకబాటుతనంపై నిరంతరం పాలకులను ప్రజలు ప్రశ్నించాలని, అందుకోసం "రాయలసీమ సాధన హక్కుల సమితి" ఏర్పాటు చేయనున్నట్లు బీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు తెలిపారు. మండల కేంద్రం పాములపాడులోని భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయనతో పాటు ప్రజా సంఘాల నాయకులు నల్లమల అబ్రహం, కే. బాలస్వామి, కే. అంకన్న, కే. నాగరాజు మాట్లాడారు. విజయనగర సామ్రాజ్య కాలంలో రాయలసీమ ప్రాంతం సంపదకు ప్రసిద్ధిగా ఉండేదని, వీధుల్లో రత్నాలు, వజ్ర వైఢూర్యాలు అమ్మిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. కానీ నేటి పాలకుల నిర్లక్ష్యం, అలసత్వం వల్ల రాయలసీమను ఎడారిగా మార్చి అన్నదాతలను ఆత్మహత్యల వైపు నెట్టుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ పాలన కాలంలో ఈస్ట్ ఇండియా కంపెనీ రాయలసీమ సంపదను దోచుకుందని, అప్పటి నుంచి కరువు, కష్టాలు ఈ ప్రాంతాన్ని వెంటాడుతున్నాయని పేర్కొన్నారు. దాదాపు రెండు శతాబ్దాలుగా రాయలసీమ జిల్లాలు కరువు కాటకాలతో కాపురం చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అతి తక్కువ వర్షపాతం, అతి తక్కువ భూగర్భ జలాలు కలిగిన ప్రాంతంగా రాయలసీమ ఉందని పేర్కొన్నారు. రాయలసీమ నుంచి అనేక మంది ముఖ్యమంత్రులు వచ్చినప్పటికీ ప్రాంతానికి ఒరిగింది శూన్యమేనని విమర్శించారు. పరిశ్రమలు లేకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమను నీటితో తడపకపోతే రాబోయే వంద సంవత్సరాల్లో ఈ ప్రాంతం ఎడారిగా మారుతుందని శాస్త్రవేత్తల పరిశోధనలు హెచ్చరిస్తున్నాయని తెలిపారు. పాలకుల నిర్లక్ష్యం, ప్రజల ఉదాసీనత కలిసి రాయలసీమ అభివృద్ధికి శాపంగా మారాయని వ్యాఖ్యానించారు. బచావత్ ట్రిబ్యునల్ రాయలసీమకు తక్కువ నీటి కేటాయింపులు చేసి అన్యాయం చేసిందని, తెలుగుగంగ, గాలేరు–నగరి, హంద్రీనీవా వంటి పథకాలకు మిగులు జలాలపై ఆధారపడకుండా కృష్ణా నది నుంచి నికర జలాలు కేటాయించడం అత్యవసరమని డిమాండ్ చేశారు. ఇది రాయలసీమ ప్రజలకు న్యాయబద్ధమైన హక్కు అని పేర్కొన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేయాలంటే ఐక్యత, స్వాభిమానం అవసరమని, ప్రజలను చైతన్యపరిచి సంఘటితం చేయడం లక్ష్యంగా "రాయలసీమ సాధన హక్కుల సమితి" ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు మురళీమోహన్, దామోదరం, శ్రీకాంత్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# తొగుటలో మంత్రి పర్యటన



**నేటి సాక్షి తొగుట ..వడ్డే నరసింహులు:** మంగళవారం రోజున సాయంత్రం 4 గంటలకు తొగుట మండలంలోని తుక్కపూర్ గ్రామంలో మల్లన్న సాగర్ నుండి ఎల్లారెడ్డిపేట కాలువలోకి నీళ్లు విడుదల చేయడానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు గౌ"శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారు,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డిలి గారు, విశిష్ట అతిథులుగా దుబ్బాక నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి గారు,తొగుట మండల ాావీజ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) విచ్చేస్తున్నారు కావున గౌరవ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,వార్డ్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,చీూఖ× నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

# అంబేద్కర్ రాజ్యాంగా రథయాత్ర.

**పాల్గొన్న ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు**



**నేటి సాక్షి వికారాబాద్:** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం ఎస్టి ఎస్సి, బిసి జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు బీసీ ఎస్సీ ఎస్టి జేఏసీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ రథయాత్రను ఘనంగా నిర్వహించడం జరిగింది జేఏసీ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు, సామాజిక గౌరవం అందించాలి. ఈ ప్రభుత్వాలు ఇవి అందించనిచో రానున్న రోజుల్లో బీసీ ఎస్ సి ఎస్ టీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, అధికారం, సామాజిక గౌరవం అందిస్తామని తెలియజేశారు అదే విధంగా 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందులో పాల్గొన్నవారు వికారాబాద్ జిల్లా బీసీ ఎస్ సి ఎస్ టీ జేఏసీ కమిటీ నాయకులు నవీన్ రాథోడ్, ఆమీర్ ఖురేషి, యాదయ్య యాదవ్, రవీందర్ మహారాజ్, రవీందర్ ముదిరాజ్, జిల్లా, మండల, గ్రామ స్థాయి జేఏసీ నాయకులు, ప్రజాస్వామ్య వాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఏంపీఎల్ -4 క్రికెట్ లీగ్ ఫైనల్

**ఎమ్మెల్యే సంజయ్ ముఖ్య అతిథి**

**విజేతలకు బహుమతుల ప్రదానం**




**నేటి సాక్షి - మెట్‌పల్లి (దామ రాజేష్):** మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన వీూా–4 క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన విన్నర్ టీమ్‌కు, అలాగే ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచిన రన్నర్–అప్ టీమ్‌కు ఎమ్మెల్యే సంజయ్ బహుమతులు అందజేశారు. క్రీడాకారులను ఉత్సాహపరిచేలా విన్నర్, రన్నర్–అప్ టీమ్‌లకు ప్రైజ్ మనీని స్వయంగా స్పాన్సర్ చేసి క్రీడా ప్రోత్సాహానికి తన వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తి, ఐక్యత పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు రావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరం గణతంత్ర దినోత్సవం




**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా గన్నేరువరం మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కనకయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్సై జి. నరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు, గన్నేరువరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లచ్చునర్సు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ కె రామయ్య మండల కేంద్రంలో వివిధ కార్యాలయంలో వివిధ గ్రామాల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామంచ స్వామి, వార్డు మెంబర్లు బోయిని కుమార్, రంగన్న వేణి సతీష్, టేక్ అనిల్, మచ్చ సాయి కృష్ణ, బుర్ర మల్లేశం గౌడ్, మునిగంటి మల్లయ్య, తేళ్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్
మంగళవారం
27 జనవరి 2026

## గణతంత్ర దినోత్సవ వేడుక



**నేటి సాక్షి తొగుట.. వడ్డే నరసింహులు:** తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ సమతా యూత్, కాంగ్రెస్ పార్టీ,వీ-రూ నాయకులు రాజ్యంగా నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సమతా యూత్ అధ్యక్షులు జంగపల్లి నరేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వోలపు నారాయణ, MRPS గ్రామ అధ్యక్షులు ఏరోళ్ళ అర్జున్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, సంతోష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు, వడ్డే కిష్టయ్య, మహ్మద్ షఫీ, వార్డ్ సభ్యులు భాను, అంబేద్కర్ సమతా యూత్ ప్రధాన కార్యదర్శి స్వామి,కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు, అనిల్, గ్రామ పెద్దలు వెంకటేశం, భూపతి, శేఖర్, భాస్కర్, రాములు, కరుణాకర్, ఆంజనేయులు, స్వామి, శేఖర్, విలేకర్ రవీందర్, నందు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ప్రత్యేక పూజలు

మంత్రి అడ్లూరి



**నేటి సాక్షి, జగిత్యాల(గుండ ప్రశాంత్ గౌడ్ ):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఇప్పటికే ఒక అడుగు ముందున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ మున్సిపల్ నోటిఫికేషన్ కు ముందే ప్రచార ఏర్పాట్లను సైతం చేసుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడానికి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలో పరిధిలో సుడిగాలి పర్యటన నిర్వహిస్తూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ప్రచారం ప్రారంభించడానికి మంత్రి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా ఎన్నికల ప్రచారం కకోసం ప్రత్యేక ప్రచార రథాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సోమవారం కొండగట్టులో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఎడ్ల అనిల్ కుమార్, పోలీస్ స్టేషన్, రాజారాంపల్లి కూడలిలో ఎస్సై ఉదయ్ కుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృపాకర్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల తోపాటు పలు గ్రామ పంచాయతీలలో సంబంధిత అధికారులు, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, టీయుడబ్ల్యూజే (ఐజేయూ) ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులతో కలిసి నల్లాల కుమార్, పలు రాజకీయ పార్టీల నాయకులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. దీనికి ముందు మహానీయుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని అందుకుని ప్రజాస్వామ్య విలువలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని గుర్తు చేసుకుంటూ దేశ ఐక్యత కోసం కుల మతాలకు అతీతంగా అందరం అంకితం అవుదామని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమాలలో గిర్ధావర్ అన్వేష్, వ్యవసాయాధికారి కమల్ల మహేష్, విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, వైద్యాధికారి లవ కుమార్, పశు వైద్యాధికారి మనోజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత



**నేటి సాక్షి - మెట్‌పల్లి(దామ రాజేష్)** మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు కొన్ని రోజుల క్రితం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. మృతుడి భార్య మాధం శిరిష కు ఎక్స్‌గ్రేషియా చెక్కు రూ. 500000 (ఐదు లక్షలు) వారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ అధికారులు మరియు సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి ఉపసర్పంచ్ రాజు నాయకులు నల్ల రవీందర్ రెడ్డి బోయిని శేఖర్ భారతల సందీప్ పాల్గొన్నారు

# ఉద్యాన విశ్వవిద్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు



- ప్రతిభ ఆధారంగానే నియామకాలు వీసీ డా. దండ రాజి రెడ్డి
- 140 బోధనా పోస్టుల నియామకాలకు ప్రభుత్వ అనుమతి : వైస్ ఛాన్సలర్ డా. దండ రాజి రెడ్డి

**నేటి సాక్షి గజ్వేల్ :** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, ములుగు (సిద్దిపేట జిల్లా)లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ గౌరవ వైస్ ఛాన్సలర్ డా. దండ రాజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతానికి వందనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్య, పరిశోధన మరియు విస్తరణ రంగాల్లో విశ్వవిద్యాలయం గణనీయమైన ప్రగతి సాధించిందని తెలిపారు. విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సులు, వర్క్‌షాప్‌లు విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఉత్తమ విశ్వవిద్యాలయ అవార్డు పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన సాగు అభివృద్ధికి దృక్పథ ప్రణాళికను రూపొందించి, దానిని ప్రభుత్వ సమక్షంలో అధికారికంగా ప్రారంభించామని వివరించారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ప్రొఫెసర్ స్థాయి బోధనా పోస్టులకు సంబంధించి మొత్తం 140 ప్రత్యక్ష నియామకాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని వైస్ ఛాన్సలర్ వెల్లడించారు. ఈ నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులు మరియు అభ్యర్థులు వదంతులను నమ్మకుండా, నియామక ప్రక్రియకు సమగ్రంగా సిద్ధం కావాలని సూచించారు. ఈ నియామకాలు పూర్తిగా ప్రతిభ ఆధారంగానే జరుగుతాయని, అర్హులైన ప్రతిభావంతులకే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అలాగే బోధనేతర ఉద్యోగుల పదోన్నతుల విషయంలో సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని, అర్హులైన ఉద్యోగులకు త్వరలోనే పదోన్నతులు కల్పిస్తామని చెప్పారు. టైమ్ స్కేల్ ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం లేదా మరణించిన సందర్భాల్లో రూ. 3 లక్షల ఆర్థిక ప్రయోజనాలు అందజేస్తామని వెల్లడించారు.

విద్యార్థులు దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయిలో అవకాశాలు సాధించేలా కృషి చేయాలని, ఉద్యాన మరియు వ్యవసాయ రంగాల్లో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఏ. భగవాన్, పరీక్షల నియంత్రణాధికారి మరియు పరిశ్రమ-అంతర్జాతీయ కార్యక్రమాల డైరెక్టర్ డా. ఎన్. శ్రీనివాసన్, గ్రంథాలయాధికారి డా. ఎం. రాజశేఖర్, సెంట్రల్ సిల్క్ బోర్డ్ అధిపతి డా. వినోద్ కుమార్ యాదవ్, పీజీఐహెచ్ఎస్ ఇన్‌ఛార్జ్ డా. సుచిత్రతో పాటు బోధన, బోధనేతర, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా జెండా ఆవిష్కరణ

- రాజ్యాంగ విలువలను పాటిస్తూ విధి నిర్వహణలో అంకితభావం చూపాలి: సీఐ బి. సురేష్‌బాబు



**నేటి సాక్షి - కోరుట్ల(రాధారపు నర్సయ్య ):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. సురేష్‌బాబు గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకలో కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి, పోలీస్ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ జెండాకు సెల్యూట్ చేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఐ బి. సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగంలోని గొప్పతనాన్ని తెలుసుకొని, అందులో పొందుపరిచిన హక్కులు, విధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, పోలీస్ సిబ్బంది తమ కర్తవ్యాలను అంకితభావంతో నిర్వర్తించాలని కోరారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటూ, ప్రజలందరికీ న్యాయం అందించే విధంగా పనిచేయాలని సూచించారు. అలాగే కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు, ప్రతిష్టలు తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో స్ఫూర్తివంతంగా ముగిసింది.

# తంగేడంచ స్వర్ణ గ్రామలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**నేటి సాక్షి జూపాడుబంగ్లా :** నందికొట్కూరు తాలుక జూపాడుబంగ్లా మండలంలోని తంగేడంచ స్వర్ణ గ్రామ సచివాలయంలో తంగేడంచ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు చాలా గొప్పగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం నికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ఈ కరుణాకర్ రెడ్డి హాజరై అయ్యారు.తంగేడంచ స్వర్ణ సచివాలయం పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ స్వామి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కార్యదర్శి లక్ష్మణ స్వామి మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ సర్వేపల్లి రాధాకృష్ణ వంటి అనేక మహనీయుల త్యాగాలను నేటి తరం వారు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని,విద్యార్థులు మరియు పెద్దలు ప్రతి ఒక్క పౌరులు,భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన భారతదేశ ప్రభుత్వం ఆమోదించిందని భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం 12 ఆర్టికల్స్ను తయారుచేసి స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వం 18 భాషలను గుర్తించి హక్కులను కలిగి ఉన్న భారత రాజ్యాంగం పట్ల శ్రద్ధ ఆసక్తి కలిగి ఉండాలని విద్యతోపాటు మానవతా విలువలు తెలుసుకోవాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు పట్టిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వహస్తాలతో రచించారని విద్యార్థులకు, పెద్దలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటునే తమ విధులను నిర్వర్తించాలని ఇక్కడికి వచ్చిన వారందరికీ అందరికీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు అని తెలుపడం జరిగింది. వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పిక్కి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఈరోజు 77వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు అని తెలుపడం జరిగింది. దేశ స్వాతంత్ర్యం సమరయోధులను స్మరించుకుంటూ వారు చేసినటువంటి త్యాగాలను గ్రామస్థులకు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల కృషి ఫలితమే నేడు ఈ రిపబ్లిక్ డే.. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు అలాగే సంపన్నులైన, ఉన్నతస్థానము లో అయినా కానీ ఒకే న్యాయం జరిగే విధంగా మన రాజ్యాంగం పని చేస్తుందని తెలియజేస్తూ అందరికీ మరియొక సారి గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ వెంకటేశ్వర్లు , సచివాలయం సిబ్బంది ఏఎన్ఎం శ్వేత, అగ్రికల్చర్స్ అసిస్టెంట్ ప్రసన్న వెల్ఫర్ అసిస్టెంట్, సాయి కిరణ్, ఫీచరీ అసిస్టెంట్ హానోకు, సర్వేయర్ తరుణ్ కుమార్ డిజిటల్ అసిస్టెంట్. మంజుల, అంగన్వాడీ టీచర్స్ పుష్పవతమ్మ, పుష్ప,మరియు ఆశలు రాములమ్మ, శ్యామలమ్మ, స్వచ్ఛ భారత్ అంబాసిడర్స్, నీటి సరఫరా నర్రా శ్రీనివాసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

- జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన
- జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,



**నేటి సాక్షి వికారాబాద్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి స్నేహ మెహ్రా,జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించి, పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించి, భారత రాజ్యాంగ విలువల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని, అలాగే బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాలను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాంగ ఆత్మతో పాటు ప్రజాస్వామ్య విలువలే భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టాయని ఆమె పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాలను కాపాడటం ప్రతి పౌరుడి సాముహిక బాధ్యత అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆమె, పోలీస్ అధికారులు క్రమశిక్షణ, అంకితభావం మానవీయ దృక్పథంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని పరిష్కరించే ప్రజా స్నేహపూర్వక పోలీసింగ్ ద్వారా ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని ఆమె తెలిపారు. అలాగే నేర నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు పిల్లల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన వంటి అంశాల్లో పోలీసులు మరింత చురుకుగా పనిచేయాలని ఆమె సూచించారు. శాంతియుత, స్నేహ పూర్వక సమాజ నిర్మాణానికి పోలీసులు ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. వేడుకల ముగింపులో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఎస్‌బీఐ వెంకటపతి రాజు, ఆర్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ముదిరాజ్లకు స్థలం కేటాయింపు.

**ఎన్నికల ముందు మోసానికి కాంగ్రెస్ తెర..**

**ఓట్ల కోసం చెరువు శిఖం అప్పగించేందుకు యత్నం..**

**నేటి సాక్షి, కరీంనగర్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ గ్రామంలో కాంగ్రెస్ కొత్త మోసానికి తెరలేపుతోంది. మామిడి కుంట చెరువు ఫుల్ టాంక్ లెవల్లోని కొంత స్థలాన్ని ముదిరాజ్ కులస్థుల సంఘ భవనం నిర్మించుకునేందుకు ప్రొసిడింగులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది.

**ఎఫ్టీఎల్లో నిర్మాణాలు సాధ్యమేనా..?**

ఫుల్టాంక్ లెవల్లో నిర్మాణాలు చేపట్టవద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన ఆంక్షలు తెచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ముదిరాజ్లకు ఇస్తున్న స్థలం ఫుల్టాంక్ లెవల్లో ఉన్న కారణంగా అందులో భవన నిర్మాణం సాధ్యమేనా..? అన్న ప్రశ్న తలెత్తుతోంది. కాగా గతంలో ముదిరాజ్ కులసంఘ భవనం విషయమే ఎత్తని నేతలంతా ఎన్నికల నేపథ్యంలో పట్టుబట్టి మరీ చెరువు శిఖం భూమిని ముదిరాజ్లకు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా భవన నిర్మాణానికిచ్చే స్థలం విషయమై పునరాలోచించి, ముదిరాజ్ కులస్థులకు పక్కా స్థలాన్ని అందించాలని కోరుతున్నారు.

# ప్రెసిడెంట్గా సల్ల మహేందర్

**అలుగునూర్ బీఆర్ఎస్ 8వ డివిజన్**



**నేటి సాక్షి - తిమ్మాపూర్:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 8వ డివిజన్ అలుగునూర్ ప్రెసిడెంట్గా సల్ల మహేందర్ ను నియమించినట్లు నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ నియామక పత్రం విడుదల చేశారు. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సిద్ధం వేణు, రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సింగిరెడ్డి స్వామిరెడ్డి, పాశం అశోక్ రెడ్డి, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాయకులు సిల్ల పర్శరాములు, దాసం కమలాకర్, ఎర్రం అనంతరెడ్డి, లంక రవి, సిరిసిల్ల అంజి, ముంజ సంపత్, ఎరవేణి సంజీవ్, గట్టెపల్లి దిలీప్ తదితరులు మహేందర్ను అభినందించారు.

# గణతంత్ర దినోత్సవం వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి**



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దేశరాజ్ అనిల్,మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ పరిపూర్ణాచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సర్ సిల్క్ చౌరస్తాలో గణతంత్ర వేడుకలు

**మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొనడం**



**నేటి సాక్షి, కాగజ్నగర్ టౌన్:** కాగజ్నగర్ పట్టణంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్ సిల్క్ చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలను ప్రతి పౌరుడు గౌరవించాలని సూచించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించడమే గణతంత్ర దినోత్సవానికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కనుకుంట్ల శివప్రసాద్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించగా, దేశభక్తి నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మిఠాయిల పంపిణీ చేశారు.

# త్రివర్ణ పథకాన్ని ఎగురవేసిన బిజెపి నాయకులు



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం అభివృద్ధికి ప్రతీక ప్రజలకు అన్ని విధాలుగా రక్షణ కల్పిస్తుందని అన్నారు, ప్రతి ఒక్కరూ వారి విధులను హక్కులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. స్వాతంత్ర సమరయోధుల నుండి స్ఫూర్తి తీసుకోవాలని మరియు వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మచ్చ బాలరాజు, మచ్చ మురళీకృష్ణ, వార్డు సభ్యులు మచ్చ సాయి కృష్ణ, ఏలేటి శ్రీకాంత్ రెడ్డి, టేకు రాజేశ్వరి - అనిల్, పుల్లెల రాము, పుల్లెల జగన్, కాంతాళ మధుకర్ రెడ్డి, సంధవేణి ప్రశాంత్, గంట గౌతమ్, వేముల రవికుమార్, గూడూరి జగన్, బొమ్మ కంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కరీంపూర్లో స్కూల్ పిల్లలకు సైకిళ్లు బ్యాగ్స్ పంపిణీ.

- గణతంత్ర దినోత్సవ సందర్భంగా.
- బిఆర్ఎస్ కోటపల్లి మండల అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో.



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ షబానబి సాదత్ పటేల్ కరీంపూర్ నుండి మోత్కుపల్లి స్కూల్ వెళ్తున్నటువంటి విద్యార్థులకి (10) సైకిళ్లు పంపించి చేసిన సాఫ్ట్వేర్ ఎంప్లాయ్ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత మోదుగు శ్రీధర్ సార్కి కరీంపూర్ గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కరీంపూర్ గ్రామంలో చదువుతున్నటువంటి స్కూల్ పిల్లలందరికీ 100 స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన సయ్యద్ హాశం (నసీర్) సిహెచ్ శ్రీధర్ స్టూడెంట్స్ తల్లిదండ్రులు గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కోటపల్లి మండల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గ్రామపంచాయతీ వర్కర్స్ కు సన్మానం చేయడం జరిగింది కావాలి ఆనందం. ఉషానోళ్ల సంజీవ.చోటు నసీర్. శేరిఫ్. ప్రసాద్ వారికీ గ్రామం గ్రామం పెద్దలు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యేసు వార్డ్ మెంబర్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ టీచర్ నర్సింలు గ్రామ పెద్దలు యువకులు మహిళలు అందరు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# రౌడీ షిట్టర్లతో ప్రత్యేక సమావేశం.

- రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా సందర్భంగా.
- వికారాబాద్ సిఐ రఘుకుమార్.



**నేటి సాక్షి వికారాబాద్ ::** వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కె రఘు కుమార్, ఇన్ స్పెక్టర్ ఆధ్వర్యంలో వికారాబాద్ పి.ఎస్. పరిధిలోని రౌడీ షీటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ప్రజలలో భయాందోళనలు సృష్టించే చర్యలకు పాల్పడకూడదని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మంచి ప్రవర్తనతో వ్యవహరించి, పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఇకపై ఎవరైనా క్రిమినల్ కేసుల్లో పాల్గొన్నట్లయితే, సంబంధిత వ్యక్తులపై పీడీ యాక్ట్ (గూణ చాష్) పెడతాం మరియు వారిపై చట్టపరమైన వంటి కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ గారు హెచ్చరించారు. అలాగే, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేయడం, రాజకీయ వైరం పెంచే విధంగా పోస్టులు చేయడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలకు పాల్పడిన వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, న్యాయంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి సడలింపు ఉండదని తెలిపారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**నేటి సాక్షి న్యూస్, చౌడేపల్లి :** అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షుడు గాజుల రామ్మూర్తి, జడ్పీటీసీ నడింపల్లి దామోదర్ రాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రామసాని సుధాకర్ రెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ షాధిక్ భాషా ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలామాధవి, సూపరింటెండెంట్ షబ్బీర్ అహ్మద్, సిబ్బంది దానయ్య, ధనంజయ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హర్షల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు భవాణి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గత విద్యా సంవత్సరంలో మొదటి స్థానంలో నిలిచిన భువనేశ్వరి, భవ్యశ్రీలకు రూ.5,000, ద్వితీయ స్థానంలో నిలిచిన రమ్యశ్రీకి రూ.4,000, తృతీయ స్థానంలో నిలిచిన పల్లవి, హేమలకు రూ.3,000 చొప్పున బహుమతులు అందజేశారు. ఏలూరు ప్రిన్సిపల్ జడ్జి శైలజ తన తల్లి జ్ఞాపకార్థంగా రూ.20,000 విరాళం అందించారు. అలాగే 1984-85 విద్యా సంవత్సర పూర్వ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున ఉపాధ్యాయుడు రమేష్ చేతుల మీదుగా జై మోహన్ అందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జయప్రకాష్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ పగడాల హరిప్రసాద్ రాయల్ ఆధ్వర్యంలో సీఈఓ మునిరాజ సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఈఓ, ఉపకమీషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ భవనం, పోలీస్ స్టేషన్ సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యాలయాలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చేర్యాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

- పలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
  ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి,చేర్యాల :** చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరై, శంకుస్థాపన చేసిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో పలు ముఖ్యమైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా తమ ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. గతంలోనే చేర్యాల పట్టణ అభివృద్ధికి రూ.18 కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలు మరియు అమృత పథకంలో భాగంగా చేర్యాల పెద్ద చెరువుకి మూడు కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెండింగ్ పనులను వేగవంతం చేయడం, కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "చేర్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల పాటు చేర్యాల పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ అభివృద్ధి చర్యలు చేర్యాల పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, మేడిశెట్టి శ్రీధర్, పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్ రామగళ్ల బాబు, బిరెడ్డి ఇన్నారెడ్డి, రాళ్ల బండి పరిపూర్ణం, భూమిగారి రాజేందర్ ,నాయకులు బండి సుదర్శన్ గౌడ్ , బుడిగే శీను గౌడ్, పచ్చి మడ్ల బాచి గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పథంలో నిలుపుటకు సహకారం అవసరం





- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నేటి సాక్షి వికారాబాద్:** 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తో కలిసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశాన్ని నిలబెట్టేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు జిల్లాలో 5 కోట్ల 15 లక్షల మంది మహిళలు ఈ సదుపాయం వినియోగించుకున్నారని తెలిపారు. రైతులకు 2 లక్షల రూపాయల వరకు 849 కోట్ల రూపాయల రుణమాఫీ చేయగా, రైతు బీమా ద్వారా 367 కోట్ల రూపాయలను నామినీల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇళ్లులేని నిరుపేదలు 2,65,269 మంది దరఖాస్తు చేసుకోగా 12,863 గృహాలకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో 19,888 కుటుంబాలకు 12 కోట్ల రూపాయలు,





గృహ జ్యోతి పథకం ద్వారా 1,42,932 కుటుంబాలకు 70.44 కోట్ల రూపాయల సబ్సిడీ, మహాలక్ష్మి పథకం ద్వారా 1,19,735 మందికి 10.40 కోట్ల రూపాయల సాయం అందించామని వివరించారు. జిల్లాలో 43,589 కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, 2,84,607 కార్డుల ద్వారా ప్రతి నెల 5,826 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వానాకాలంలో 87,734 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 209 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. విద్యా రంగంలో 924 పాఠశాలల్లో 18.80 కోట్ల రూపాయల వ్యయంతో పనులు పూర్తి చేసి, 93,151 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫార్ములు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మి పథకం అమలు చేసి గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు 658.75 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ ఇచ్చి రాష్ట్రంలో ముందంజలో ఉన్నామని చెప్పారు. ఆరోగ్య రంగంలో 4.28 లక్షల మందికి వైద్య సేవలు అందించగా, 1,41,418 మందికి ఉచిత నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని, ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ప్రారంభించామని తెలిపారు. కొడంగల్ వైద్య కళాశాల భవనాల నిర్మాణానికి 124.50 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించామని చెప్పారు. జిల్లాలో రోడ్ల విస్తరణ, వంతెనలు, అర్బన్ పార్కుల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతగిరి అర్బన్ పార్క్ పనులు 80 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, రోడ్డు భద్రతపై అవగాహన ప్రదర్శనలు, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కాలే యాదయ్య, బి.మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజేశ్వరి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నేటి సాక్షి మంచిర్యాల జిల్లా:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతినివేదికవివరించారు. అనంతరం ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి కులాంతర వివాహ పథకం కింద ఒక్కొక్క జంటకు 2 లక్షల 50 వేల రూపాయల చొప్పున 3 సంవత్సరాల పాటు ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్లను 5 జంటలకు అందజేశారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 9 మంది అర్హులైన రైతులకు రాయితీపై పవర్ క్నాప్సాక్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, పవర్ టిల్లర్లు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, యువత, విద్యార్థినీ, విద్యార్థులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సిరోంచ నుంచి సమ్మక్క-సారక్క యాత్రకు 30 బస్సులు

- **ఎన్‌సిపి నగర అధ్యక్షుడు రవి, సుల్తాన్ చేతుల మీదుగా ప్రారంభం**

**నేటి సాక్షి - మంచిర్యాల జిల్లా (సిరోంచ):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ప్రపంచ ప్రఖ్యాత సమ్మక్క-సారక్క మహాకుంభ యాత్రకు సిరోంచ తాలూకా భక్తుల సౌకర్యార్థం భూపాలపల్లి ఆర్టీసీ బస్ డిపో నుంచి 30 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో ఇన్‌చార్జ్ పి.కె. మూర్తి తెలిపారు. జనవరి 26 నుంచి జనవరి 31 వరకు ఈ ప్రత్యేక బస్సు సేవలు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ బస్సు సేవలను జనవరి 26న భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ హిందూ మేడమ్, ఎన్‌సిపి పార్టీ (అజిత్ పవార్ (గ్రూప్) సిరోంచ నగర అధ్యక్షుడు రవి, సుల్తాన్ తదితర ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ హిందూ మేడమ్ మాట్లాడుతూ, ప్రయాణికులు ఆర్టీసీ బస్సు సేవలను గరిష్టంగా వినియోగించుకోవాలని




కోరారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమైనది, సౌకర్యవంతమైనది మరియు నమ్మదగినదని ఆమె తెలిపారు. సమ్మక్క-సారక్క మహాకుంభ యాత్ర కోసం ప్రభుత్వం అందించిన ఈ సౌకర్యం భక్తులకు ఎంతో ఉపశమనం కలిగించడంతో పాటు యాత్ర ఉత్సాహాన్ని మరింత పెంచిందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ్ మూడిమడిగెల, నందు మోర్ల, ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఈ రామ్ ప్రసాద్‌కు ఉత్తమ ఉద్యోగి పురస్కారం




**నేటి సాక్షి కాగజ్ నగర్ టౌన్.**విద్యుత్ పంపిణీ సంస్థ టీఎస్ఎన్ పిడిసిఎల్‌లో తనదైన ముద్ర వేస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్న కాగజ్‌నగర్ రూరల్ ఏఈ అసిస్టెంట్ ఇంజనీర్ ముత్యాల రామ్ ప్రసాద్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హనుమకొండలోని విద్యుత్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఉద్యోగి అవార్డును స్వీకరించారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి రామ్ ప్రసాద్‌కు ప్రశంసా పత్రం, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అంకితభావంతో పనిచేసే అధికారులే సంస్థకు వెన్నెముక అని కొనియాడారు. కాగజ్ నగర్ రూరల్ పరిధిలో రామ్ ప్రసాద్ కనబరిచిన పనితీరు, వినియోగదారుల పట్ల ఆయన చూపే బాధ్యతాయుత ప్రవర్తన ఇతర ఉద్యోగులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం విద్యుత్ సేవలు సక్రమంగా అందేలా చూడటంలో రామ్ ప్రసాద్

- **సిఐ సురేష్ కుమార్ మీడియా సమావేశం**

కీలక పాత్ర పోషించారు. విధుల పట్ల నిబద్ధత: కష్టకాలంలోనూ, ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ విద్యుత్ లైన్ల పునరుద్ధరణలో ఆయన చూపిన చొరవను ఉన్నతాధికారులు గుర్తించారు. హర్షం వ్యక్తం చేస్తున్న సిబ్బంది రామ్ ప్రసాద్‌కు ఉత్తమ అవార్డు దక్కడం పట్ల కాగజ్ నగర్ విద్యుత్ శాఖ అధికారులు, లైన్ మెన్లు మరియు తోటి సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. ఉన్నతాధికారుల ప్రోత్సాహం, తోటి సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమైంది. మున్ముందు మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను. ముత్యాల రామ్ ప్రసాద్,అన్నారు

## జడ్పీహెచ్ఎస్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి - మెట్‌పల్లి:**మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తెలు నరేష్, ఉప సర్పంచ్ వంగ పోతయ్య, వీడిసి చైర్మన్ దామ రాజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకలు



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హరిత ,ఎమ్మెల్యే కోవ లక్ష్మి తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వారు తిలకించారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మీాజ దండే విఠల్,జిల్లా ఎస్పీ నితిక పంత్, జేసీ డేవిడ్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఐఖీా నిరజ్ కుమార్ మరియు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి దేవి అష్టమి పూజలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శ్యామల నవరాత్రుల్లో 8 వ రోజున అష్టమి సందర్భంగా ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి ,అభయాంజనేయ స్వామికి ,నాగభైరవ స్వామికి పంచామృత అభిషేకం చేసి అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.నాగ భైరవ స్వామి దగ్గర, కుజదోషం ,సర్ప దోషం ఉన్నవారు.వివాహం కానివారు, అనారోగ్య సమస్యలతో ఉన్నవారు పంచదీపారాధనలు సమర్పించుకున్నారు. చౌడేపల్లి, పలమనేరు, పుంగనూరు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.సోమవారం ఉభయదారులుగా అమ్మరాజు పల్లికు చెందిన శ్రీనివాసులు రెడ్డి ధర్మపత్ని రాధ,పుదిపట్ల కు చెందిన శ్రీపతి రెడ్డి ధర్మపత్ని హరితగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## క్రికెట్ విజేత అల్గునూర్



**నేటిసాక్షి, తిమ్మాపూర్:** ఒగులాపూర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా అల్గునూర్ నిలిచింది. సోమవారం ఫైనల్ మ్యాచ్ లో ఇందుర్తి, అల్గునూర్ జట్లు తలపడగా.. టాస్ గెలిచిన ఇందుర్తి బ్యాటింగ్ ఎంచుకుంది. 15 ఓవర్లలో 85 పరుగులు చేయగా.. 11 ఓవర్లలో ఛేదించి అల్గునూర్ విజయం సాధించింది. ఈ టోర్నిలో 40 జట్లు పాల్గొన్నాయని ఆర్గనైజర్లు అనిల్, నవీన్, రాధాకిషన్, హరీష్, పవన్ తెలిపారు. విజేత అల్గునూర్ జట్టుకు స్పాన్సర్లు గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి మౌనిక రెడ్డి రూ. 30వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. రన్నర్ ఇందుర్తి జట్టుకు రూ. 15వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు, ఎంపయిర్లు తదితరులు పాల్గొన్నారు.